VISALAANDHRA Phone No. 75301 **** Regd. No. H/V. 47

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

విశాలాంధ్ర

ఫోన్ 75301

కడుకు రక్షణకలిగించి అందమును ఇనుమడింపజేయును
దర్బారు కాటుక
(రిజిస్టర్డు)
దర్బారు కాటుక, తిలకం
తయారు చేయువారు
రాంబీర్ & కంపెనీ, బొంబాయి-4.
ఎజెంట్సు : శ్రీ వెంకటేశ్వర్ ట్రేడింగ్ ఎక్స్‌ప్రెస్, విజయవాడ-1. ఫోన్ : 71482.

సంపుటి 26 సంచిక 261 | విజయవాడ 16—1—1977 ఆదివారం | 6 పేజీలు 30 పైసలు

దుర్బుద్ధి, కవ్వింపులతో కూడిన 'సమాచార్' కట్టుకథ

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం తీవ్ర నిరసన; సమగ్ర విచారణకై ప్రధానికి శ్రీ డాంగే, శ్రీ రాజేశ్వరరావుల తంతి

బెంగుళూరు జనవరి 13(సి.ఎన్.యస్.) ప్రస్తుతం బెంగుళూరులో జరుగుతున్న భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి కేంద్ర కార్యవర్గ సమావేశానికి సంబంధించిన వార్తలను "సమాచార్" వక్రీకరించటంపట్ల తీవ్ర నిరసన తెలియజేస్తూ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ డాంగే ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి నేడు టెలిగ్రాంపంపారు.

టెలిగ్రాంలో ఈ క్రింది విధంగా వుంది

"భారత కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకుల జాతీయత చర్చలంటూ సమాచార్ విరుదల చేసిన వార్తను జనవరి 13వ తేదీ హిందూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ బెంగుళూరు ఎడిషన్లు ప్రచురించాయి. ఆ వార్తను మీరు పరిశీలించండి ఆ వార్త ఈ విధంగా వుంది.

"పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు సంజాయిషీగాంధి అయిదు అంశాల కార్యక్రమం, శ్రీమతి గాంధి 20 అంశాల కార్యక్రమంపట్ల పార్టీ వైఖరిని సమావేశంలో వివరించారు పార్టీ కార్యకర్తలు అయిదు అంశాల కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేయాలని, ప్రధానమంత్రి 20 అంశాల కార్యక్రమాన్ని అతిక్రమణ చేయాలని శ్రీ రావు తెలియచేసినట్లు కొన్ని వర్గాలు తెలిపాయి. అయితే పార్టీ అగ్రనాయకులు సమతా పూర్వకమైన వైఖరిని అవలంబించాలని, రెండు కార్యక్రమాలను బలపరుస్తూనే వ్రణంగాలు చేయాలని ఆయన చెప్పారని ఆ వర్గాలు తెలిపాయి.

"కాంగ్రెస్ శ్రేణులలో కిక్కమ్యూనిస్టులపొరబాటుకు ఈ విధానం అనుగుణంగావుంటుందని ప్రధాన కార్యదర్శి వివరించినట్లుగా చెప్పబడింది. ప్రస్తుతం కీలకమైన స్థానాలలోవున్న కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటు దొరుకుతుందో లేదో అనే వాస్తవ పరిస్థితంకాకుండా వుండేందుకు ఇది దోహదం చేస్తుంది.

"పార్టీ భవిష్యత్ కార్యాచరణగా సంపూర్ణ సహకారం అన్న, ఈ విధానాన్ని అనుసరించాలని సుదీర్ఘ చర్చల అనంతరం నాయకత్వం నిర్ణయించినట్లుగా తెలియవచ్చింది."

సమాచార్ వార్త సారాంశాన్ని ఆకాశవాణి కూడా ప్రసారం చేసింది.

ప్రస్తుతం బెంగుళూరులో సమావేశం జరుపుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి కేంద్ర కార్యవర్గం సమాచార్ వార్తను తీవ్రంగా నిరసిస్తోంది

సమాచారి వార్త ఉద్దేశ్యపూర్వకమైనదని, దుర్బుద్ధి కవ్వింపులతో కూడినకల్పితవర్తగా కార్యవర్గం నిర్ద్వంద్వంగాఖండిస్తూ వుంది. సమాచార్ వార్త పూర్తిగా నిరాధారమైందని కట్టుకథలల్లే శక్తులు విచ్ఛిన్నకర ప్రయోజనాలను తోడ్పడటానికి ఉద్దేశించబడిందనేది స్పష్టం

ఈఅభూత కల్పనకు సందిదించినవన్నీ అంశాలను క్షుణ్ణంగా విచారణ జరిపించటానికి, ఈ వార్తాసంస్థను, అధికార ప్రచారసాధనాన్ని ఈ విధంగా మొరిజుగా దుర్వినియోగం చేయటానికి బాధ్యులైన వారిని బహిర్గతం చేసి శిక్షించటానికి మీరుస్వయంగా జోక్యం చేసుకోవాలని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం విజ్ఞప్తి చేస్తున్నది.

నిర్బంధపొదుపు పథకం పొడిగింపు శ్రామికవర్గంపై ఏకపక్ష దాడి

బెంగుళూరు, జనవరి 13

నిర్బంధ పొదుపు పథకం పొడిగింపు కార్మికుల నిజవేతనాలపై ఏకపక్ష దాడిగా భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితికేంద్ర కార్యవర్గం అభివర్ణించింది.

కార్యవర్గ సమావేశం రెండవ రోజున నేడు పై మేరకు తీర్మానాన్ని ఆమోదించింది,

నిర్బంధ పొదుపు పథకం శ్రామికులు, ఉద్యోగుల జీవన ప్రమాణాలపై ప్రత్యక్ష దాడి తప్ప మరొకటి కాదని స్పష్టీకరించింది

పౌర సిబ్బంది గుత్తాధిపతులకు మరికొన్ని రాయితీలను కేంద్ర ప్రభుత్వం యివ్వడం పూర్తిగా న్యాయ సమ్మతం కాదని మరో తీర్మానం స్పష్టం చేసింది.

ప్రస్తుత పరీక్షాపద్ధతి స్థానే ఇంటర్నల్ అసెస్‌మెంట్

పరీక్ష సంస్కరణల సంఘం అధిపతి శ్రీ శ్రీవాత్సవ వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జనవరి 1[illegible]

ప్రస్తుత పరీక్ష పద్ధతిని దిగువకి రద్దుచేసి టీచర్ నిరంతరం జరిపే సమగ్రమైన ఇంటర్నల్ ఎసెస్‌మెంట్‌ను ప్రవేశ పెట్టగలమని పరీక్ష సంస్కరణల సంఘం అధిపతి ప్రొఫెసర్ శ్రీవాత్సవ చెప్పారు

"పాఠశాల విద్యలో అంచనా" అన్న అంశంపై మహబూబ్‌నగర్‌లో శనివారం జరిగిన రాష్ట్రస్థాయి సెమినార్‌కు ఆయన ప్రారంభోత్సవం జరిపారు.

సెమ్యులోజం, సోషలిజం, ప్రజాస్వామ్య ప్రధానకుల సంస్థ ఈ సెమినార్‌ను నిర్వహించగా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ యూనియన్ మహబూబ్‌నగర్ జిల్లా శాఖ ఆతిథ్యమిచ్చింది

టీచర్ హక్కు, బాధ్యత

ఒకేసారి పరీక్షలుపెట్టే పద్ధతిని శ్రీవాత్సవ తీవ్రంగా వ్యతిరేకించారు "పాస్" "ఫెయిల్" అని వ్రకటించడాన్ని రద్దు చేయాలి. ఫలితాలు నిర్దిష్టంగావారీగా, గ్రేడుల రీత్యా ఉండాలి.

విద్యార్థి సాధించిన స్థాయిని, ప్రతిభను అంచనావేయడం ఉపాధ్యాయుడి హక్కు, బాధ్యత కూడా. సంవత్సరాంత పరీక్షల నిర్వహణ తన వ్యక్తిగత వ్యవహారాలలో తోడ్పడగా టీచర్ భావించాలి తన విద్యార్థులను తానే అంచనా వేయడంలోగల బాధ్యతను, ప్రత్యేక హక్కును అమలు చేసేందుకు ముందుకు రావాలి ఇంటర్నల్ ఎసెస్‌మెంట్ అనేది విద్యా విషయాలలో, విద్యకు చెందని యితరఅంశాలకూ ఉండాలి విద్యార్థి ప్రగతిని యీ అంశం అటు విద్యార్థికీ యిటు టీచర్‌కూ ప్రయోజనకారి కావాలి అని శ్రీవాత్సవ అన్నారు.

సెమినార్‌కు ఆర్. ఆర్ లాల్స్ డైరెక్టర్ డాక్టర్ పి ఎమ్. భార్గవ అధ్యక్షత వహించారు ప్రస్తుత పరీక్షవిధానాన్ని తీవ్రంగావిమర్శిస్తూ విద్యాసంస్కరణల్లో అంతర్భాగంగా పరీక్ష సంస్కరణ అత్యవసర మన్నారు. పరీక్ష వత్రాలను అంచనా కట్టడంలో ప్రాథమిక లక్ష్యం విద్యార్థి విజయాలు చూపే పత్రంగా కాక వారిని దిద్దుబాటుగా చేసేదిగా ఉండాలన్నారు

పరీక్ష సౌకర్యాలు గల పాఠశాలలు, బాత్తిగా ఏమీలేని పాఠశాలలనే ద్వంద్వ పద్ధతి పోవాలన్నారు.

సెమినార్‌కు రాష్ట్ర మంతటి నుండి 88 మంది ప్రతినిధులు హాజరయ్యారు

ప్రధానితో లావోస్ అధ్యక్షుని చర్చలు

న్యూఢిల్లీ జనవరి 15

లావోస్ అధ్యక్షుడు సౌవన్న వాంగ్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో మొన్న ఇక్కడ 90 నిముషాలసేపు చర్చలు జరిపి ఆగ్నేయాసియా పరిస్థితిని, అంతర్జాతీయ రంగంలో ముఖ్యంగా ఈ ప్రాంతంలో నూతన పరిణామాల ప్రభావాన్ని వారు సమీక్షించారు.

భారత్-లావోస్ ద్వైపాక్షిక సంబంధాలను చర్చించి, ఆర్థిక పునర్నిర్మాణంలో లావోస్ యిబ్బందులను, లావోస్‌కు భారత్ మరింత సహాయం చేయాల్సిన అవసరాన్ని సౌవన్న వాంగ్ వివరించారు

లావోస్ ఏకీకరణకు, లావోస్‌లో శాంతి నెలకొన్నందుకు ప్రధాని శ్రీమతి గాంధి సౌవన్న వాంగ్‌కు, లావోస్ ప్రజలను అభినందించారు.

సోషలిస్టు అలీన దేశాలతో స్నేహ సహకార సంబంధాలతో లావోస్ కృషి చేస్తుందని భారత్‌తో లావోస్‌కు ప్రత్యేక సాంస్కృతిక సంబంధాలున్నాయని ఆయన చెప్పారు. వివిధ సమస్యలపై విడివడిన తమ దేశ ఐక్యతను సాధించడంలో తమ ప్రభుత్వం చేసిన కృషిని సౌవన్న వాంగ్ వివరించారు.

కాంగ్రెస్‌పట్ల ఐక్యత - పోరాటం పంథా పూర్తిగా సరైనది

దేశ భవిష్యత్‌కు కూడా ఈ పంథాయే అవసరమని కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గ సమావేశం పునరుద్ఘాటన

బెంగుళూరు, జనవరి 14

కాంగ్రెస్‌పట్ల కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తూ వచ్చిన ఐక్యత, పోరాటం పంథా పూర్తిగా సరైనదని రుజువైందనీ, భవిష్యత్‌లో కూడా అదే విధానాన్ని అనుసరించాలని యిక్కడ జరుగుతున్న భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశంలో చర్చల్లో పాల్గొన్న సభ్యులు అభిప్రాయపడ్డారు

కేంద్ర కార్యవర్గం నాలుగురోజుల సమావేశానికి పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు సమర్పించిన నివేదికపై మూడవరోజు చర్చల్లో సభ్యులు పాల్గొంటూ అన్నిదేశభక్తి ప్రజాతంత్ర శక్తులు ప్రత్యేకంగా కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల ఐక్యతను సమకూర్చగల ఏకైక మార్గం యిదేనని అభిప్రాయపడ్డారు. దేశ భవిష్యత్‌కు యిటువంటి ఐక్యత అవసరమని నొక్కి చెప్పబడింది.

కేప్ టౌన్‌లో 560 మంది నల్లవారి అరెస్ట్

కేప్‌టౌన్, జనవరి 15

దక్షిణాఫ్రికాలో కేప్‌టౌన్ పరిసర ప్రాంతాలలో గత పోమవారం నుండి 560 మందికి పైగా నల్లజాతి వారిని అరెస్టు చేసినట్లు విన్న యిక్కడ ప్రకటించారు.

కేప్‌టౌన్‌లో తెల్లవారువినపించే ప్రాంతాలలోనే ఎక్కువగా ఈ అరెస్టులు జరిగాయని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

తగిన అనుమతి లేకుండా పాస్‌బుక్‌లో కలిగివున్నందుకు గాను గత సోమవారం నుండి 448 మందిని ఇన్‌స్పెక్టర్లు నిర్బంధించారని ఆయన చెప్పారు.

భారత-ఇండోనేషియాల ఒప్పందం సముద్ర సరిహద్దులకు సంబంధించి

న్యూఢిల్లీ, జనవరి 15

భారత-ఇండోనేషియాల మధ్య సముద్ర సరిహద్దులను నిర్దేశించే ఒప్పందంపై భారత ఇండోనేషియాలు నిన్న సంతకాలు చేశాయి.

ఈ ఒప్పందం ప్రకారం వికోబార్ దీవులకు కూడా ఈరెండు దేశాల వలనే సార్వభౌమాధికార స్థాయి వుంటుంది.

ఈ ఒప్పందంపై విదేశాంగ మంత్రిత్వశాఖలో కార్యదర్శి శ్రీ యం. ఎ. వెల్లోడి, భారత్‌లో ఇండోనేషియా రాయబారి లెఫ్టినెంట్ జనరల్ సోగిహార్తో అధ్యక్షసంతకాలుచేశారు.

సాంకేతిక స్థాయిలో 1976లో జరిగిన చర్చల ఫలితంగా ఈ ఒప్పందం కుదిరింది

ఈసందర్భంగా శ్రీ వెల్లోడి ప్రసంగిస్తూ రెండు దేశాల మధ్య మైత్రి దైపాక్షిక సహకారం మరింతగా అభివృద్ధి చెందాలన్న భారత్ ఆకాంక్షను వ్యక్తం చేశారు.

రెండుదేశాల మధ్యవున్న మంచి సంబంధాలకు ఈ ఒప్పందం ప్రతీక అని ఆయన అన్నారు.

పాఠశాలలలో తపాలా బిళ్ళల అధ్యయనం

—గవర్నర్ శ్రీ భండారి సూచన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జనవరి 15

పాఠశాలలలో పాఠ్యాంశాల అధ్యయనంతో పాటు తపాలా బిళ్ళల పరిశీలనకూడా అవసరమని గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారి నిన్న యిక్కడ చెప్పారు.

ఆంధ్ర పోస్టు సర్కిల్ ఆధ్వర్యాన పత్రేమైదాన్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ తపాలా బిళ్ళల ప్రదర్శన "ఎపెక్స్ 77"కు గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు.

యిటీ ప్రసంగంలో సాంస్కృతిక వారసత్వం లక్ష్యాలు, ఆశయాలను తెలుసుకొనేందుకు తపాలా బిళ్ళలు కాగితపు రాయబారులని ఆయన అన్నారు.

తపాలా బిళ్ళల ఆధారంగా సాంఘిక శాస్త్రం బోధించి నట్లయితే ఎంతో ఆసక్తికరంగా వుంటుందని ఎందుకంటే చరిత్ర, భూగోళం, పౌర వ్యవహారాలలో అనేక అంశాలపై తపాలా బిళ్ళలు వెలుగును ప్రసరింపచేస్తాయని శ్రీ భండారి అన్నారు.

భారత తంతి తపాలాశాఖ ఎప్పటికప్పుడు విడుదలచేసే స్మారక తపాలా బిళ్ళలు, ప్రత్యేక తపాలా బిళ్ళలు పురాతన చరిత్రను గుర్తుకుతెస్తాయని, యివన్నీ జాతీయ ప్రాధాన్యత కలిగినవని ఆయన అన్నారు

పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఏ. ఎస్. రామవదారి స్వాగతంచెబుతూ భారత తపాలా బిళ్ళలకు అన్ని ఖండాలలో డిమాండ్ వుందన్నారు.

తంతి తపాలాశాఖ ఆధ్వర్యాన రాష్ట్రస్థాయిలో నిర్వహించిన మొదటి తపాలా బిళ్ళల ప్రదర్శన 1975 జనవరిలో హైద్రాబాదులో జరిగిందని, భారత్‌లో తపాలా బిళ్ళలను సేకరించేవారు అనేక మంది అంతర్జాతీయ అవార్డును పొందారని శ్రీ రామవారి అన్నారు.

శ్రీమతి శకుంతలాభండారి సావనీర్‌ను విడుదల చేశారు. పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ శ్రీ ఎ. వి. రావు వందన సమర్పణ చేశారు.

(వి. వి.)

262 పరుగులకు ఎం. సి. సి. ఆలౌట్

—భారత్‌చే 58/3 పరుగులు

మద్రాసు, జనవరి 15

భారత్-ఇంగ్లాండ్ జట్ల మధ్య యిక్కడి జరుగుతున్న మూడవ టెస్టు మ్యాచ్‌లో ఎం సి సి జట్టు తనమొదటిఇన్నింగ్స్‌లో నేడు రెండవ రోజు లంచ్ విరామ సమయం అనంతరం 60 నిముషాల తర్వాత 262 పరుగులకు ఆలౌట్ అయింది.

నిన్న ఆట ముగిసే సమయానికి అయిదు వికెట్లు నష్టానికి171 పరుగులుచేసినఇంగ్లాండ్ జట్టు నేడు లంచ్ విరామ సమయానికి ఏడు వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది.

స్కోరు 200 వుండగా అలన్ నాట్ 45 పరుగులుచేసి బేడీ బౌలింగ్‌లో విశ్వనాథ్ క్యాచ్ చేయగా అవుటయ్యాడు. ఈ 45 పరుగులలో నాట్ ఆరు బౌండరీలు సాధించాడు. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన క్రిస్ ఓల్డ్ స్పిన్నర్ల దాటికి తట్టుకోలేకపోయాడు.

స్కోరు 209 వద్ద బేడీ బౌలింగ్‌లో మొహిందర్ అమరనాథ్ క్యాచ్ చేయడంతో ఓల్డ్ అవుటయ్యాడు అప్పటికి ఆయన స్కోరు 2 పరుగులు మాత్రమే. తర్వాత నిన్న గాయపడి రిటైరయిన టాల్బట్ బ్యాటింగ్‌కు వచ్చాడు స్కోరు 228 పరుగులకు చేరుకొనే సరికి బేడీ బౌలింగ్ లోనే వికెట్ కీపర్ కిర్మాణి అద్భుతమైన క్యాచ్ చేయడంతో టాల్బోట్ 23 పరుగులకు అవుటయ్యాడు.

అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన భారత జట్టు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లకు 58పరుగులు చేసింది.

గవాస్కర్, మొహిందర్ అమరనాథ్‌లు బ్యాటింగ్ ప్రారంభించారు. మొహిందర్ అమర్‌నాథ్ ఎరుగులు లేకుండా విశ్వనాథ్ 9 పరుగులకు అవుటయ్యారు.

టీ విరామ సమయానికి భారత జట్టు రెండు వికెట్ల నష్టానికి 17 పరుగులు చేసింది. టీ అనంతరం అశోక్ మంకడ్ కూడా పరుగులేమీ చేయకుండానే అవుటయ్యారు.

గవాస్కర్ 12, వకేర్ 27 పరుగులతో బ్యాట్ చేస్తున్నారు.

జైకృష్ణ ఎన్నిక

న్యూఢిల్లీ జనవరి 15

డూర్కీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జైకృష్ణ అంతర్జాతీయ భూకంపఇంజనీర్ల సంఘం నూతనాధ్యక్షుడిగా ఎన్నిక అయ్యారు. నాలుగేళ్ళపాటు ఆయన ఈ పదవిలో ఉంటారు.

భూకంపాల ఇంజనీరింగ్‌పై యిక్కడ జరుగుతున్న ఆరవ ప్రపంచ మహానభఆర్గనైజింగ్ కమిటీకి ఆయన అధ్యక్షులుగా ఉన్నారు.

గూడ్స్ రైలు ప్రమాదంలో డ్రైవర్ మృతి

రత్లాం, జనవరి 15

బొంబాయి- న్యూఢిల్లీ బ్రాడ్‌గేజ్ మెయిన్ లైనులో యిక్కడకు 20 కి మీ దూరంలో దైరంపూ స్టేషన్ వద్ద ఒక గూడ్స్ రైలుకు చెందిన 17 బోగీలు మొన్న రాత్రి పట్టాలు తప్పడంతో గూడ్స్ రైలుడ్రైవర్ మరణించాడు

డివిజనల్ సూపరింటెండెంట్ యితర రైల్వే అధికారులు ప్రమాద స్థలానికి హుటాహుటిని బయలుదేరి వెళ్ళారు

త్వరలో మెయిన్ లైన్‌పై రాకపోకలను పునరుద్ధరించడం జరిగిందని రైల్వే వర్గాలు తెలిపాయి.

సాయిబాబా శిష్యునిగా చెలామణిఅవుతూ నగలు దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

—విజయనగరంలో

విజయనగరం, జనవరి 15

అన్నవరం సమీపంలో సుబ్బరాయపురానికి చెందిన చామర్తి రామకృష్ణ జనార్దన కర్మ యిటీవల విజయనగరంలో ఇంగాడు చెవి పోగులు విక్రయిస్తుండగా విజయనగరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రాది ఒకటవ టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ధనుంజయులు అరెస్టు చేశారు.

ఈ వ్యక్తి సాయిబాబా శిష్యుడనని చెప్పుకొంటూ అనేక మందిని మోసగించాడనీ అముదాలవలసలాని ఒక బస్‌హ్యాక్టరీ యజమాని యింటిలో సాయిబాబా భజనల పేరుతో కొన్ని రోజులు మకాం వేసి కొన్ని ఆభరణాలు దొంగిలించాడని పోలీసు వర్గాల ద్వారా తెలిసింది, కోరుకొండ సైనిక స్కూలు టెక్నరర్ శ్రీ చారి ఇంటిలో మూడు రోజులు మకాంవేసి అయిదు బంగారు నగలు దొంగిలించాడు. సాయిబాబా ప్రసంగాల టేప్ రికార్డర్లు యిస్తానని సాయిబాబా భక్తులనుండి సంవత్సరం క్రితం విజయనగరంలో డబ్బు వసూలుచేశాడు,

తమ సంస్కృతంలో పోస్టు గ్రాడ్యుయేట్ పట్టా పుచ్చుకొన్నానని, సాయిబాబా ఆశ్రమంలో పుట్టపర్తిలో కొన్నాళ్ళు గడిపి భజన సంకీర్తనములు నేర్చుకొన్నానని ఈ వ్యక్తి చెప్పుకొంటున్నాడు.

ఈ సాయిబాబా శిష్యుని ప్రవర్తనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

(వి. వి.)

తిరుపతి వెంకటేశ్వరునికి గుప్తధనం

తిరుపతి, జనవరి 15

నిన్న సంక్రాంతి పండుగ రోజున తిరుపతి వెంకటేశ్వర దేవాలయంలో హుండీలో ఒక వ్యక్తి రు 1.2[illegible] లక్షలు వేశారు ఆ వ్యక్తి పేరు తెలియలేదు

దేవాలయం అధికారులు హుండీ వసూళ్ళను లెక్కిస్తుండగా వెయ్యి, వంద రూపాయల కట్ట కనిపించింది.

మూసాముల్లా హైద్రాబాద్ రాక

హైదరాబాదు, జనవరి 15

దక్షిణాఫ్రికా నుండి ఆఫ్రికా సేవనరి కాంగ్రెస్ అధ్యక్షుడు మూసాముల్లా నేటి మధ్యాహ్నం ఢిల్లీనుండి యిక్కడికివచ్చారు.

అఖిల భారత శాంతి సంఘీభావ రాష్ట్ర సమితి ఆహ్వానంపై ఆయన ఇక్కడికి వచ్చారు. వారంరోజులపాటు ఆయన రాష్ట్రంలో పర్యటిస్తారు.

రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు గూడవల్లి నాగేశ్వరరావు, ఎస్. ఆర్. వెంకటేశం, ఎస్. రామతండ్రారెడి బేగంపేట విమానాశ్రయంలోమూసాముల్లాకు స్వాగతం చెప్పారు.

ఆయన వరంగల్, గుంటూరు, తిరుపతి, నెల్లూరు, రామతండ్రాపురం, విజయవాడలో పర్యటిస్తారు. ఆయన వెంట రాష్ట్ర అధికార భాషా సమితి అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ గూడవల్లి నాగేశ్వరరావులు కూడా వుంటారు. (వి. వి.)

ఢాకాలో భారత-బంగ్లా చర్చలు ప్రారంభం

—గంగానదీ జలాల పంపిణీ సమస్యపై

ఢాకా జనవరి 15

గంగానదీ జలాల పంపిణీ సమస్యపై భారత్ బంగ్లాదేశ్ మధ్య చర్చలు ప్రముఖమైన దశకుచేరుతున్నాయని బంగ్లాప్రతినిధివర్గ నాయకుడు రియర్ అడ్మిరల్ యం హెచ్ ఖాన్ నిన్న యిక్కడ చెప్పారు.

ధారాళ్ళవతినిదివర్గనాయకుడు శ్రీజగ్‌జీవన్‌రాంతో 50 నిముషాలు చర్చలుజరిపిన అనంతరం ఆయన పత్రికల వారితో మాట్లాడారు

సమావేశంలో అనేక విషయాలు చర్చించామని భారత ప్రతినిధివర్గ నాయకుడు, కేంద్ర వ్యవసాయ, నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్ ఏలేకరులతో చెప్పారు సమావేశం తిరిగి నేడు జరుగుతుందని ఆయన చెప్పారు.

అంతకుముందు నిన్న మధ్యాహ్నం భారత ప్రతినిధివర్గం ఢాకా చేరుకోగానే జగ్‌జీవన్‌రామ్ యం హెచ్ ఖాన్‌లు 10 నిముషాల పాటు విమానాశ్రయంలో చర్చలు జరిపారు

గంగా జలాల పంపిణీ సమస్యపై రెండు దేశాల మధ్య మంత్రిత్వ స్థాయి చర్చలు గత నెలలో వాషింగ్టన్‌లో విఫలమయిన పరిస్థితి ఏర్పడింది

(శ్రీ జగ్‌జీవన్‌రామ్ నాయకత్వాన 12 మంది సభ్యులు గల భారత ప్రతినిధి వర్గానికి ఢాకా విమానాశ్రయంలో బంగ్లా ప్రతినిధివర్గ నాయకుడు రియర్ అడ్మిరల్ మొషారఫ్ హుస్సేన్ ఖాన్ స్వాగతం చెప్పారు

శ్రీ జగ్‌జీవన్ విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ ఈ సమస్యకు ఒక పరిష్కారం కనుగొన గలమన్న ఆశాభావంతో తాము వచ్చినట్లు చెప్పారు.

వర్తమాన దేశాల మేధావులకు ఎరచూపి దోపిడీచేస్తున్న పారిశ్రామిక పశ్చిమదేశాలు

జెనీవా, జనవరి 14

వర్తమాన దేశాల మేధావులకు ఎరచూపి పారిశ్రామిక పాశ్చాత్య దేశాలు వివరీతమైన లాభాలు పొందాయని మేధో వలసపై జరిగిన నివేదిక తెలియజేస్తున్నది

1960 72 ల మధ్య ప్రధానంగా ఆసియా దేశాల నుండి వలస వచ్చిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, భౌతిక శాస్త్రవేత్తలు, డాక్టర్లు 3,00,000 లకు అమెరికా కెనడా, బ్రిటన్‌ల వాటా 2,30,000 అని ఆ నివేదిక తెలిపింది

వర్తమాన దేశాలలో చాలా అవసరమున్న వీరి నుండి 1961-72 లలో అమెరికా 3000 కోట్ల డాలర్లు. కెనడా 1000 కోట్ల డాలర్లు, బ్రిటన్ 360 కోట్ల డాలర్లు సంపాదించాయి.

తరుణ దేశాలను ఈ విధంగా పీల్చి పిప్పిచేయడం వారా స్థాయికి చేరుకున్నదనీ, దీనిని త్రిప్పికొట్టేందుకు సత్వర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎర్పడిందని నివేదికలో పేర్కొనడం జరిగింది.

భూకంపాన్ని ముచ్చిక చేయగలమా ?

న్యూఢిల్లీ జనవరి 16

భూకంపం శక్తిని మానవాళి ప్రయోజనానికి వినియోగించడం మధురానుభవమే కదలాడే కలపైకి తీసుకొని జీవితంగా కనిపించినా ఇది సాధ్యమే.

అయితే భూకంపం శక్తిని ముచ్చిక చేయటం చంద్రుడిపై దిగడం కంటే సంక్లిష్టమైనదని జపాన్ నిపుణుడు డాక్టర్ జె తెమినామీ చెప్పారు ఆయన భూకంపాల ఇంజనీరింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి.

భూకంపాన్ని ముందుగా కనిపెట్టి చెప్పడం, ప్రాణ నష్టం నివారించడానికి ఇంకా ఎంతో కృషి జరగాల్సి ఉందన్నారు. ప్రకంపాన్ని కనిపెట్టే పద్ధతి ఇంకా టాపొందిస్తున్నారు. ఈ విషయంలో ప్రగతి సంతృప్తికరంగా ఉంది. భూ ఉపరితలంపై మార్పులను స్పష్టంగా కనుగొన్నప్పుడే భోస్యం చెప్పగలమవుతుందన్నారు. ఈ సంఘం మహాసభకు ఆయన అధ్యక్షత వహించారు

1975 భూకంపాన్ని ముందుగానే కనిపెట్టిన చైనా 1976 లో విఫలమయిందన్నారు. భూకంపానికి తట్టుకునే గృహాల నిర్మాణం జరగాలని రాష్ట్రపతి పర్యటిస్తూ అలీ అహమ్మద్ యిచ్చిన పిలుపు గురించి అడగగా అలాంటి గృహాలు యిప్పటికే ఉన్నాయనీ, వాటిని పరకం ప్రకారం రూపొందించే పద్ధతులే కావాలని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో పాడుస్థితిలో యిలాటి గృహనిర్మాణానికి ఆయన సూచనలు చేశారు

మొదటిరోజువసూళ్ళు!

నెల్లూరుజిల్లా	రూ.14,840/-
గుంటూరుజిల్లా	రూ37,844/-
కృష్ణాజిల్లా	రూ40,116/-
పశ్చిమగోదావరిజిల్లా	రూ51,419/-
తూర్పుగోదావరిజిల్లా	రూ54,218/-
విశాఖజిల్లా	రూ32,404/-
శ్రీకాకుళంజిల్లా	రూ 6798/-
నిజాం	రూ82,230/-
నీడెడ్	రూ60,646/-
మైసూర్	రూ41,588/-
మొత్తం	రూ 422103 లు

సంభ్రమతో సంభ్రమిస్తుంది! తెలుగు చలన చిత్ర చరిత్రలో కనీవినీ ఎరుగని అత్యధిక వసూళ్ళు!

కృష్ణ సమర్పించు మోహనీ పిక్చర్సు ఇంటర్నేషనల్ కంబైన్స్
కురుక్షేత్రము
DEVI

కుటుంబచిత్రం పండంటికాపురం అన్నారు! వినోదాత్మకచిత్రం 'దేవుడు చేసినమనుషులు' అన్నారు! తెలుగు జాతికే గర్వకారణం 'అల్లూరిసీతారామరాజు' అన్నారు! నేటి రైతాంగ జీవిత చిత్రణ 'పాడిపంటలు' అన్నారు! ఒకబాణమింతిజవటిగా నా ప్రతిచిత్రాన్ని ఆదరించడమేగాక- ఇటుపై పవిత్రభారతీమన్నియం కురుక్షేత్రము' చిత్రాన్ని అధికాధికంగా మెచ్చిన తెలుగుప్రజానీకానికి నా హృదయపూర్వక నివాళులు!
మీ కృష్ణ

విశాలాంధ్ర

1977 జనవరి 16 ఆదివారం

కంట్రోలు వస్త్రాలు : ప్రభుత్వ చర్య

ఆహారం తరువాత మానవులకు ప్రాథమిక అవసరాలలో రెండవది వస్త్రం. కానీ అది అభ్యమయ్యే తీరు చూస్తే ఎవరికైనా ఆందోళన కలుగకమానదు మన దేశంలో 1953 లో తలసరిగా అభ్యమైన వస్త్రాలు 14 03 మీటర్లు పదేళ్ళకు అంటే 1963 నాటికి యివి కొంచెం పెరిగి 14 69 మీటర్లకు చేరింది కానీ మరో పదేళ్ళకు 1973 నాటికి 12.1 మీటర్లకుపడిపోయింది. ఈనాటికీ దాదాపుయిదేపరిస్థితికొనసాగుతున్నది. 5 వ పంచవర్ష ప్రణాళికలో వస్త్రాల ఉత్పత్తి 25 శాతం పెంచాలని పథకం వేశారు ఈ మేరకు ఉత్పత్తి జరిగినా తలసరిగా దొరికే వస్త్రం 1978 నాటికి 13.5 మీటర్లు మాత్రమే అవుతుంది. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని వస్త్రాలు అధికంగా ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం యిన్నాళ్ళుగా చర్యలు తీసుకొంటున్నది. వస్త్రాల మిల్లులకు, చేనేత తదితర రంగాలకు ప్రోత్సాహం యిస్తున్నది. జౌళి పరిశ్రమలకు యితోధిక ఆర్థిక, తదితర సహాయ సహకారాలు అందచేస్తున్నది.

కానీ ప్రయివేటు జౌళి పరిశ్రమ యజమానులు యీ చర్యలకు మొదటి నుండి తూట్లు పొడుస్తూనే వున్నారు. ఉత్పత్తి తగ్గిస్తున్నారు ఉత్పత్తి శక్తిని వినియోగించడంలేదు కృత్రిమకొరత సృష్టిస్తున్నారు. ధరలు పెంచి విపరీతమైన లాభాలు ఆర్జిస్తున్నారు. పైగా దేశజనాభాలో 80 శాతంప్రజలకు కావలసిన వస్త్రాన్ని 20 శాతంమాత్రమే ఉత్పత్తిచేసి సంపన్న వర్గాలు, ధనికులు ఉపయోగించే మేలురకం వస్త్రాన్ని అధికంగా ఉత్పత్తిచేసి సామాన్య మానవుల ప్రయోజనాలుగాక ధనార్జనే లక్ష్యంగా పెట్టుకున్నారు. చివరకు 1974లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టబద్ధ కంట్రోలును, ధరల నిర్ణయాలను తీవ్రంగా ఉల్లంఘించారు. కంట్రోలు వస్త్రాన్ని ఉత్పత్తి చేయనందుకు విధించే జరిమానాను అయినా కట్టారుగాని కంట్రోలు వస్త్రాన్ని ఉత్పత్తి చేయలేదు మేలురకం వస్త్రాల ఉత్పత్తి వలన వచ్చిన ఆదాయంలో స్వల్పమైన మొత్తాన్ని జరిమానాగా చెల్లించి చేతులు కడుక్కున్నారు. కాని కంట్రోలు వస్త్రంవల్ల సామాన్య మానవుని అవసరాలు తీరుతాయని ఏనాడూ భావించలేదు.

ప్రభుత్వం అనేకసార్లు కంట్రోలు వస్త్రాల ధరనూ పెరచడంతో సహా జౌళిపరిశ్రమకు అనేక రాయితీలు కల్పించింది 1974 జూలై తర్వాత అమలులోనికి వచ్చేటట్లు కంట్రోలు వస్త్రాల ధరలు 30 శాతం పెంచింది. అయితే 1975 లో కంట్రోలు వస్త్రం చదరపు మీటరుకు 80 పైసలనుండి 1 రూపాయి వరకు నష్టం వచ్చిందని ఇండియన్ కాటన్ మిల్ ఫెడరేషన్ వాపోయింది. కానీ 50 శాతానికి పైగావస్తున్న తమ లాభాలను మాత్రం గుట్టుగా దాచేసింది.

ఉత్పత్తి కోత, ఉత్పత్తి శక్తిని ఉపయోగించకపోవడం, కృత్రిమ కొరత, ధరల పెంపకం అన్న అరిష్టాలు యింకా కొనసాగుతూనే వున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమైన కంట్రోలు వస్త్రాలను మిల్లులు సరఫరా చేయడంలేదు కంట్రోలు వస్త్రానికై యిచ్చే ఆర్డర్లు ఒకప్రక్క పెరుగుతూంటే సరఫరాలు మాత్రం దిగనాసిపోతున్నాయి దీనికి టెక్స్‌టైల్ కమిషనర్ యిచ్చిన అధికార లెఖ్ఖలే నిదర్శనం పరిస్థితి యిలావుంటే జౌళిమిల్లులు ఉత్పత్తిచేసే కంట్రోలు ధర 35 శాతం పెంచడం, అది వినిమయదాగలమీద పడకుండా పరిహరించేందుకు ఆ వస్త్రాల పంపిణీచేసే సంస్థలకు ప్రభుత్వ సబ్సిడీ యివ్వడం, కంట్రోలు వస్త్రాల ఉత్పత్తికి సంబంధించి మినహాయింపు యివ్వడంలాంటి చర్యలను మొన్న ప్రభుత్వం ప్రకటించింది కంట్రోలు వస్త్రఉత్పత్తి లక్ష్యాన్ని 80 కోట్ల మీటర్ల నుండి 45 కోట్ల మీటర్లకు తగ్గించడంతో సహా యిలాటి చర్యలలోని కొన్నింటిని ప్రభుత్వం యిదివరకే ప్రకటించింది తాజాగా ప్రభుత్వం యిచ్చే సబ్సిడీ దాదాపు 60 కోట్ల రూపాయలమేరకు వుంటుందనిఅంచనా మరియిదంతా ఎవరికి తిన వేస్తారో? ఏమైనా ప్రయివేటు జౌళి యజమానులకు అడిగిన రాయితీలు ప్రకటించడం, హిరణ్యాక్షవరాలు తీర్చడం లాంటి చర్యలు దూరదృష్టితో చేసి నవికావు అందుకే జెనుభూరులో సమావేశం జరుపుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం ప్రభుత్వం తాజాగా యిచ్చిన రాయితీలను 35 శాతం ధర పెంపకాన్ని వ్యతిరేకించింది.

కాబట్టి ఆర్థికంగాదెబ్బతిని మూతబడేజౌళిమిల్లుల సంఖ్య పెరగకుండా చేయాలన్నా ధరవరల నిర్ణయంలో, మార్కెటింగ్ విషయంలో ప్రయివేటు జౌళిమిల్లు యజమానుల మోసాన్ని రూపుమాపాలన్నా, సామాన్య మానవునికి వంటిండా బట్ట యివ్వాలన్నా ముడిసరుకైన ప్రతి తదితర ఉపకరణాలను ఉత్పత్తిచేసే రైతుకు గిట్టుబాటుధర యివ్వాలన్న పరిష్కార మార్గం జౌళిపరిశ్రమను జాతీయకరణే అంతేకాని ఎన్ని రాయితీలు యిచ్చినా సౌకర్యాలు కలుగచేసినా ప్రయివేటు జౌళి యజమానుల గుత్తవర్గాలు సృష్టించిన విషవలయంలో పస్కారం కోసం దేవులాడడం పనికిమాలినపని అవుతుంది.

కొత్త ముసుగులో నయావలసవాద దాడులు

పారిశ్రామికాభివృద్ధి ఆర్థిక సంస్థల సహకారంపై ఇటీవలి ముగిసిన ఐక్య జ్ఞ సమితి పారిశ్రామికాభివృద్ధిసంస్థ (యునిడో) 7వ సమావేశంలో ప్రపంచ బ్యాంక్, యునిడో సహకార కార్యక్రమ డైరెక్టర్ ఎరిచ్ బెకర్ మాట్లాడుతూ ప్రస్తుతం 12 1 విస్తర్తిలో వున్న అభివృద్ధి చెందిన, వర్ధమానదేశాల వ్యత్యాసాన్ని తగ్గించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు లభించేటట్లు చూడవచ్చునన్నారు

2000 వ సంవత్సరం నాటికి యీ వ్యత్యాసాన్ని సగంవరకు తగ్గించేందుకు అధికార ప్రైవేట్ ఆర్థిక మూలవనరులనుండి లభించే పెట్టుబడులను ప్రస్తుతమున్న 480 కోట్ల అమెరికా డాలర్ల స్థాయి నుండి రెట్టింపు చేయవలసి వుంటుంది యునిడో సహకార కార్యక్రమం డిప్యూటీ డైరెక్టర్ అరూన్ కె దాసక్ అదే సమావేశంలో మాట్లాడుతూ యూరప్‌లో యూరోబాండ్ మార్కెట్ మాదిరిగా ప్రైవేట్ పెట్టుబడులను నేరుగా సంపాదించేందుకు వర్ధమాన దేశాలకు సహాయం అందించే కృషియాన్ని తీవ్రంగా యునిడో పరిశీలిస్తున్నదన్నారు.

వర్ధమాన దేశాల ఆర్థిక వనరులను, ప్రజల స్థితిగతులను మెరుగుపరిచేందుకు అవసరమైన ఆర్థిక వనరులు అధికార వర్గాలనుండికాక ప్రైవేటు వర్గాలనుండే రావాలని బేకర్ జూస్టు ప్రతిపాదిస్తున్నట్లు స్పష్టంగా అయన మాటలే తెలియ చేస్తున్నాయి.

ఆర్థిక సంస్థలద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను అందచేసే విధానాన్ని నిర్జయించే పెట్టుబడిదారీ ప్రపంచంలో బలమైనదైన అమెరికా ప్రభుత్వ విధానానికి యిది అనుగుణంగానే వున్నది. బ్యాంకులు అభివృద్ధి చెందిన కొద్ది వర్ధమాన దేశాలలో అమెరికా ఆర్థిక సంబంధాలు సహాయ ధోరణినుండి ప్రైవేటుపెట్టుబడులు పెట్టి ధోరణికిమారింది. 1960 దశకంలో వర్ధమాన దేశాలకులభించిన అమెరికా పెట్టుబడులలో సగ భాగం అధికార అభివృద్ధి సహాయం క్రింద లభించగా యిప్పుడిది 35 శాతంకన్నా తక్కువగా వున్నది (ఈ న్యూరోత్థిపీల్డు, న్యూయార్క్ రివ్యూ ఆఫ్ బుక్స్, 1976 జూన్ 24)

ఎకనామిక్స్ టైమ్స్ పత్రిక డిసెంబర్ 6వ తేదీ సంపాదికియలో యిదే అంశాన్ని ప్రస్తావించింది అంతర్జాతీయ వాతావరణంలో మార్పు వచ్చింది ఈ విషయాన్ని సంస్థల ద్వారా లభించే అంతర్జాతీయ ఆర్థిక సహాయం పాత్ర తగ్గిపోయి వాణిజ్య లావాదేవీలు పెరగటమే దీనికి రుజువు చేస్తుందని ఆ సంపాదకీయంలో తెలిపారు.

వర్ధమాన దేశాలు ప్రతి సంవత్సరం తమ పారిశ్రామిక అమ్మకాల విలువలో ఒక శాతాన్ని వేరుగా వుంచినట్లయితే వర్ధమాన సమాజాల త్వరితగతిన పారిశ్రామికాభివృద్ధిని సాధించేందుకు అవసరమైన నిధులు లభ్యం కాగలవని యునిడో సమావేశ ప్రసంగంలోనే బేకర్ జూస్టు అన్నారు.

ఈప్రకటనలోని రెండుముఖ్యమైనఅంశాలను గుర్తించవచ్చును (ఎ) పారిశ్రామిక అమ్మకాల విలువలో ఒక శాతాన్ని గురించి చెప్పటంద్వారా అంక్టాడ్ వాలుగవ సమావేశంలో అభివృద్ధి చెందిన దేశాల మొత్తం జాతీయోత్పత్తి (జి. యన్ పి.) లో ఐక శాతాన్ని సహాయంగా అందచేయాలని వర్ధమానదేశాలు చేసిన డిమాండ్‌ను ప్రపంచ బ్యాంకు, యునిడో అధికారి నీరు కార్చారు. (ఈ విషయాన్నిమరుగునపరచేందుకు పదాల గారడీ చేశారు.) అయితే యీరెంటికీ చాలా దేశాలు ఎగుమతి చేయక తప్పదు వాడు ఎగుమతి చేసిన వాటికైనా పెట్టుబడిదారి ప్రపంచం నుండి అతి తక్కువ ధర లభిస్తుంది మరోవైపున యీ ముడిపదార్థాలతో తయారుచేసే వస్తువుల విలువ చాలా ఎక్కువగా వుంటుంది

1975-76 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రపంచ బ్యాంక్ నివేదికలో ఇలా పేర్కొనటం జరిగింది "...పారిశ్రామిక దేశాలు ప్రాథమికోత్పత్తిని అరికట్టేందుకు తీసుకున్న చర్యల ఫలితాలు వర్ధమాన దేశాలలో గణనీయమైన ప్రభావాన్ని కలుగచేయటం 1975 లో కనిపించింది. విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించేందుకు చాలా దేశాలు ఆధారపడే సరకుల ధరలు పడిపోయాయి కొన్ని సరకుల ధరలు దారుణంగా పడిపోయాయి. మరో వైపున ఆర్థిక మాంద్యంవున్నప్పటికీ, ద్రవ్యోల్బణం కొనసాగినప్పటికీ వర్ధమాన దేశాలకు ఎగుమతి చేసే తయారైన వస్తువుల ధరలు పెరిగాయి."

ఇటువంటి అవాంతరాల నుండి తమను తాము రక్షించుకొనేందుకు నైరోబిలో యీ సంవత్సరం ప్రారంభంలోజరిగినఅంక్టాడ్ IV సమావేశంలో ప్రాథమిక సరుకుల ఉమ్మడి నిధికి ఏర్పాటు చేయాలని వర్ధమాన దేశాలు డిమాండ్ చేశాయి ఈ ఉమ్మడి నిధి సరుకుల నిల్వలకు పెట్టుబడిని కల్పిస్తుంది సరుకుల ధరలను స్థిరీకరించే చర్యలకు దోహదం చేస్తుంది. తత్ఫలితంగా వర్ధమాన దేశాల సరుకుల వాణిజ్యాన్ని కంట్రోలుచేసే బహుళజాతి కంపెనీలకు లాభపడే మార్కెట్ శక్తులను అదుపులో పెట్టవచ్చును.

ఈ సమస్యపై తిరిగి చర్చించేందుకు 1977 మార్చిలో సమావేశ మవ్వాలని అంగీకరించినప్పటికీ వర్ధమానదేశాల డిమాండ్‌ను అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలన్నీ ప్రత్యేకించి అమెరికా, పశ్చిమ జర్మనీలు తిరస్కరించాయి

సరకుల నిధి డిమాండ్‌తో సంబంధం వున్న వర్ధమాన ప్రపంచం కీలకాంశ ఏమిటంటే న్యాయమైన, సహేతుకమైన నిబంధనలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించడం, దురదృష్ట వశాత్తు యిది జరగటంలేదు.

అంక్టాడ్ అందనాల ప్రకారం ప్రతిసంవత్సరం వర్ధమాన దేశాలు సాంకేతిక పరిజ్ఞానం దిగుమతికి 305కోట్లనుండి 50కోట్లదాలర్ల వంకువెళ్లిస్తున్నాయి ఈ మొత్తం అదేశాల వార్షిక లోటు చెల్లింపులో 10 శాతం వరకు వుంటుంది సాంకేతిక పరిజ్ఞానం దిగుమతిపై వారు ఆధార పడటం కొనసాగినట్లయితే సాంకేతిక రంగ వ్యయం తగ్గినట్లయితే వర్ధమాన దేశాలు ఈ శతాబ్దం అంతకు యిప్పుడు చెల్లిస్తున్న దానికన్నా 20 నుండి 30 రెట్లు ఎక్కువ చెల్లించవలసి వుంటుంది (ఎకానామిక్ టైమ్స్ డిసెంబర్ 6)

ఈ సమస్యను దృష్టిలో వుంచుకునే యునిడో నిర్వహించిన సమావేశంలోప్రధాన మంత్రి ఇలా అన్నారు

విధానకరమయిన విషయం మేమిటంటే యిది (సహకారమయిన ధరపై సాంకేతిక పరిజ్ఞానం బదిలీ) జరగటంలేదు పైపెచ్చు ప్రయివేటు వాణిజ్యరంగం చేతులలో ప్రత్యేకించి బహుళజాతి కంపెనీల చేతులలో ఈ సాంకేతిక పరిజ్ఞానం బదిలీ నిబంధనలు షరతులు,సరిమాణంపుంచే సంస్థలనుసృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి ఈ విషయాన్ని మరింతగా వివరిస్తూ ప్రయివేటు-అంటే బహుళజాతి కార్పొరేషన్‌లకు వ్యతిరేకంగా ఈ సాంకేతికపరిజ్ఞానాన్ని పొందే దేశాలకు అందుబాటులోదరపుండేటట్లు సాంకేతిక పరిజ్ఞానం, వనరుల బదిలీలో సంస్థాగత చొరవ వుండాలని ప్రధానమంత్రి అన్నారు.

పెట్టుబడులు తమ చేతులలో వుంచుకున్న అంతర్జాతీయ సంస్థల దృష్టిలో యిబువంటి భావాలకు విలువేంలేదు మొత్తం ప్రయోజనాల దృష్ట్యా వారి దృష్టిలో వున్న ఎత్తుగడలు వేరే వున్నాయి.

స్థిరమైన పారిశ్రామిక పునాదిని కల్పించుకోవటంలోనూ ముడి పదార్థాల ఉత్పత్తులకు న్యాయమైన ధర పొందటంలోను వర్ధమాన దేశాలు విజయవంతం అయినట్లయితే దీర్ఘకాలంలో అంతర్జాతీయ పెట్టుబడిదారుడు లాభాలను దెబ్బతీసే అనేక శక్తులు ఉద్భవిస్తాయి.

అభివృద్ధి చెందిన మార్కెట్‌లకు ముడి పదార్థాలు, యితర వస్తువుల సరఫరా నిలిచిపోతుంది. ఫలితంగా యిలా మార్కెట్‌లలో వాటి ధర పెరుగుతుంది దిగుమతి చేసుకుంటున్న పారిశ్రామిక వస్తువులకు వర్ధమాన దేశాలనే మార్కెట్ పరిమితం చేయబడుతుంది.

దీర్ఘకాలంలో అంతర్జాతీయ మార్కెట్‌లో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం, తక్కువ పేర్చిన వ్యయంతో వర్ధమాన దేశాలలో తయారుచేసే వస్తువులు పశ్చిమ దేశాల ఉత్పత్తిదారుల ఎదురులేని పోటీకి స్వస్తి చెపుతాయి. ఈ పశ్చిమ దేశాలకు అన్నింటికన్న గుండెల్లో రైళ్లు పరిగెట్టుటట్లుచేసే విషయమిదే.

అలీన ఉద్యమం మరింత శక్తివంతంగా అవటం, జాతీయ విముక్తి ఉద్యమాల విజయాలు వంటి రాజకీయ ధోరణులు ఆర్థిక, పరిణామాలకు తోడయితే వాటి మొత్తం ప్రభావం పశ్చిమ దేశాల అంతర్జాతీయ పెట్టుబడుల ప్రపంచ వ్యాపిత దోపిడీకి స్వస్తి చెబుతుంది.

ప్రపంచ బ్యాంక్, యునిడోలతో సంప్రదింపులలో ఆయ పరిశ్రమకు మినహాయింపు ఇచ్చేటికి తోడ్పాటు లభించకపోవటానికి కారణం ఇదే. అంక్టాడ్ VI వ సమావేశంలో ఉమ్మడి సరుకుల నిధికి ఏర్పాటు చేసిన ప్రతిపాదనను గట్టిగా పెట్టుబడిదారీ దేశాలు వ్యతిరేకించటానికి కారణమిదే ఇటీవల మనిలాలో జరిగిన అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ, ప్రపంచ బ్యాంక్ సమావేశంలో వర్ధమాన దేశాలకు నిర్దిష్ట ప్రతిపాదనలు చేయకపోవటానికి హేగ్‌లో జరిగిన ఉత్తర దక్షిణ దేశాల చర్చలు విఫలమవటానికి, వర్ధమానదేశాల పారిశ్రామికీకరణను పశ్చిమ దేశాలు వ్యతిరేకించడానికి కూడ కారణం యిదే.

ఆర్థిక సహాయం తేలికవాటి షరతులకు సంబంధించి అభివృద్ధి చెందిన వర్ధమాన దేశాల మధ్య సమావేశాలు వైఫల్యమవటం ఒకే ఘటనకాదు అనేక వైఫల్యాల గొలుసులో ఇది ఒకభాగం మాత్రమే.

ఇటువంటి వైఫల్యాలు సహజమే. ఎందుకంటే యీ వైఫల్యాలు సామ్రాజ్యవాదుల ఎత్తుగడలలో భాగమే. అంతర్జాతీయ పెట్టుబడి దోపిడిదారులమూరా నాయకుడైన అమెరికా ప్రభుత్వ విధానం కొనసాగించేందుకు యీ సమావేశాలను వైఫల్యం చెందేటట్లు చేయటం జరిగింది ప్రపంచ మంత్రిమండలి అవిశ్వాసతీర్మానాలు జరుగుతున్నాయి ఈ విషయాన్ని మరింతగా వివరిస్తూ ప్రయివేటు-అంటే బహుళజాతి కార్పొరేషన్‌లకు వ్యతిరేకంగా ఈ సాంకేతికపరిజ్ఞానాన్ని పొందే దేశాలకు అందుబాటులోదరపుండేటటు సాంకేతిక పరిజ్ఞానం, వనరుల బదిలీలో సంస్థాగత చొరవ వుండాలని ప్రధానమంత్రి అన్నారు.

పెట్టుబడులు తమ చేతులలో వుంచుకున్న అంతర్జాతీయ సంస్థల దృష్టిలో యిబువంటి భావాలకు విలువేంలేదు మొత్తం ప్రయోజనాల దృష్ట్యా వారి దృష్టిలో వున్న ఎత్తుగడలు వేరే వున్నాయి.

స్థిరమైన పారిశ్రామిక పునాదిని కల్పించుకోవటంలోనూ ముడి పదార్థాల ఉత్పత్తులకు న్యాయమైన ధర పొందటంలోను వర్ధమాన దేశాలు విజయవంతం అయినట్లయితే దీర్ఘకాలంలో అంతర్జాతీయ పెట్టుబడిదారుడు లాభాలను దెబ్బతీసే అనేక శక్తులు ఉద్భవిస్తాయి.

అభివృద్ధి చెందిన మార్కెట్‌లకు ముడి పదార్థాలు, యితర వస్తువుల సరఫరా నిలిచిపోతుంది. ఫలితంగా యిలా మార్కెట్‌లలో వాటి ధర పెరుగుతుంది దిగుమతి చేసుకుంటున్న పారిశ్రామిక వస్తువులకు వర్ధమాన దేశాలనే మార్కెట్ పరిమితం చేయబడుతుంది.

దీర్ఘకాలంలో అంతర్జాతీయ మార్కెట్‌లో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం, తక్కువ పేర్చిన వ్యయంతో వర్ధమాన దేశాలలో తయారుచేసే వస్తువులు పశ్చిమ దేశాల ఉత్పత్తిదారుల ఎదురులేని పోటీకి స్వస్తి చెపుతాయి. ఈ పశ్చిమ దేశాలకు అన్నింటికన్న గుండెల్లో రైళ్లు పరిగెట్టుటట్లుచేసే విషయమిదే.

అలీన ఉద్యమం మరింత శక్తివంతంగా అవటం, జాతీయ విముక్తి ఉద్యమాల విజయాలు వంటి రాజకీయ ధోరణులు ఆర్థిక, పరిణామాలకు తోడయితే వాటి మొత్తం ప్రభావం పశ్చిమ దేశాల అంతర్జాతీయ పెట్టుబడుల ప్రపంచ వ్యాపిత దోపిడీకి స్వస్తి చెబుతుంది.

ప్రపంచ బ్యాంక్, యునిడోలతో సంప్రదింపులలో ఆయ పరిశ్రమకు మినహాయింపు ఇచ్చేటికి తోడ్పాటు లభించకపోవటానికి కారణం ఇదే. అంక్టాడ్ VI వ సమావేశంలో ఉమ్మడి సరుకుల నిధికి ఏర్పాటు చేసిన ప్రతిపాదనను గట్టిగా పెట్టుబడిదారీ దేశాలు వ్యతిరేకించటానికి కారణమిదే ఇటీవల మనిలాలో జరిగిన అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ, ప్రపంచ బ్యాంక్ సమావేశంలో వర్ధమాన దేశాలకు నిర్దిష్ట ప్రతిపాదనలు చేయకపోవటానికి హేగ్‌లో జరిగిన ఉత్తర దక్షిణ దేశాల చర్చలు విఫలమవటానికి, వర్ధమానదేశాల పారిశ్రామికీకరణను పశ్చిమ దేశాలు వ్యతిరేకించడానికి కూడ కారణం యిదే.

ఆర్థిక సహాయం తేలికవాటి షరతులకు సంబంధించి అభివృద్ధి చెందిన వర్ధమాన దేశాల మధ్య సమావేశాలు వైఫల్యమవటం ఒకే ఘటనకాదు అనేక వైఫల్యాల గొలుసులో ఇది ఒకభాగం మాత్రమే.

ఇటువంటి వైఫల్యాలు సహజమే. ఎందుకంటే యీ వైఫల్యాలు సామ్రాజ్యవాదుల ఎత్తుగడలలో భాగమే. అంతర్జాతీయ పెట్టుబడి దోపిడిదారులమూరా నాయకుడైన అమెరికా ప్రభుత్వ విధానం కొనసాగించేందుకు యీ సమావేశాలను వైఫల్యం చెందేటట్లు చేయటం జరిగింది ప్రపంచ మంత్రిమండలి అవిశ్వాసతీర్మానాలు జరుగుతున్నాయి ఈ విషయాన్ని మరింతగా వివరిస్తూ ప్రయివేటు-అంటే బహుళజాతి కార్పొరేషన్‌లకు వ్యతిరేకంగా ఈ సాంకేతికపరిజ్ఞానాన్ని పొందే దేశాలకు అందుబాటులోదరపుండేటటు సాంకేతిక పరిజ్ఞానం, వనరుల బదిలీలో సంస్థాగత చొరవ వుండాలని ప్రధానమంత్రి అన్నారు.

పెట్టుబడులు తమ చేతులలో వుంచుకున్న అంతర్జాతీయ సంస్థల దృష్టిలో యిబువంటి భావాలకు విలువేంలేదు మొత్తం ప్రయోజనాల దృష్ట్యా వారి దృష్టిలో వున్న ఎత్తుగడలు వేరే వున్నాయి.

స్థిరమైన పారిశ్రామిక పునాదిని కల్పించుకోవటంలోనూ ముడి పదార్థాల ఉత్పత్తులకు న్యాయమైన ధర పొందటంలోను వర్ధమాన దేశాలు విజయవంతం అయినట్లయితే దీర్ఘకాలంలో అంతర్జాతీయ పెట్టుబడిదారుడు లాభాలను దెబ్బతీసే అనేక శక్తులు ఉద్భవిస్తాయి.

అభివృద్ధి చెందిన మార్కెట్‌లకు ముడి పదార్థాలు, యితర వస్తువుల సరఫరా నిలిచిపోతుంది. ఫలితంగా యిలా మార్కెట్‌లలో వాటి ధర పెరుగుతుంది దిగుమతి చేసుకుంటున్న పారిశ్రామిక వస్తువులకు వర్ధమాన దేశాలనే మార్కెట్ పరిమితం చేయబడుతుంది.

దీర్ఘకాలంలో అంతర్జాతీయ మార్కెట్‌లో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం, తక్కువ పేర్చిన వ్యయంతో వర్ధమాన దేశాలలో తయారుచేసే వస్తువులు పశ్చిమ దేశాల ఉత్పత్తిదారుల ఎదురులేని పోటీకి స్వస్తి చెపుతాయి. ఈ పశ్చిమ దేశాలకు అన్నింటికన్న గుండెల్లో రైళ్లు పరిగెట్టుటట్లుచేసే విషయమిదే.

అలీన ఉద్యమం మరింత శక్తివంతంగా అవటం, జాతీయ విముక్తి ఉద్యమాల విజయాలు వంటి రాజకీయ ధోరణులు ఆర్థిక, పరిణామాలకు తోడయితే వాటి మొత్తం ప్రభావం పశ్చిమ దేశాల అంతర్జాతీయ పెట్టుబడుల ప్రపంచ వ్యాపిత దోపిడీకి స్వస్తి చెబుతుంది.

ప్రపంచ బ్యాంక్, యునిడోలతో సంప్ర

ఆనందసాకే

దేశాలకు ఎగుమతి చేయక తప్పదు వాడు ఎగుమతి చేసిన వాటికైనా పెట్టుబడిదారి ప్రపంచం నుండి అతి తక్కువ ధర లభిస్తుంది మరోవైపున యీ ముడిపదార్థాలతో తయారుచేసే వస్తువుల విలువ చాలా ఎక్కువగా వుంటుంది

1975-76 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రపంచ బ్యాంక్ నివేదికలో ఇలా పేర్కొనటం జరిగింది "...పారిశ్రామిక దేశాలు ప్రాథమికోత్పత్తిని అరికట్టేందుకు తీసుకున్న చర్యల ఫలితాలు వర్ధమాన దేశాలలో గణనీయమైన ప్రభావాన్ని కలుగచేయటం 1975 లో కనిపించింది. విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించేందుకు చాలా దేశాలు ఆధారపడే సరకుల ధరలు పడిపోయాయి కొన్ని సరకుల ధరలు దారుణంగా పడిపోయాయి. మరో వైపున ఆర్థిక మాంద్యంవున్నప్పటికీ, ద్రవ్యోల్బణం కొనసాగినప్పటికీ వర్ధమాన దేశాలకు ఎగుమతి చేసే తయారైన వస్తువుల ధరలు పెరిగాయి."

ఇటువంటి అవాంతరాల నుండి తమను తాము రక్షించుకొనేందుకు నైరోబిలో యీ సంవత్సరం ప్రారంభంలోజరిగినఅంక్టాడ్ IV సమావేశంలో ప్రాథమిక సరుకుల ఉమ్మడి నిధికి ఏర్పాటు చేయాలని వర్ధమాన దేశాలు డిమాండ్ చేశాయి ఈ ఉమ్మడి నిధి సరుకుల నిల్వలకు పెట్టుబడిని కల్పిస్తుంది సరుకుల ధరలను స్థిరీకరించే చర్యలకు దోహదం చేస్తుంది. తత్ఫలితంగా వర్ధమాన దేశాల సరుకుల వాణిజ్యాన్ని కంట్రోలుచేసే బహుళజాతి కంపెనీలకు లాభపడే మార్కెట్ శక్తులను అదుపులో పెట్టవచ్చును.

ఈ సమస్యపై తిరిగి చర్చించేందుకు 1977 మార్చిలో సమావేశ మవ్వాలని అంగీకరించినప్పటికీ వర్ధమానదేశాల డిమాండ్‌ను అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలన్నీ ప్రత్యేకించి అమెరికా, పశ్చిమ జర్మనీలు తిరస్కరించాయి

సరకుల నిధి డిమాండ్‌తో సంబంధం వున్న వర్ధమాన ప్రపంచం కీలకాంశ ఏమిటంటే న్యాయమైన, సహేతుకమైన నిబంధనలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించడం, దురదృష్ట వశాత్తు యిది జరగటంలేదు.

పారిశ్రామికాభివృద్ధి ఆర్థిక సంస్థల సహకారంపై ఇటీవలి ముగిసిన ఐక్య జ్ఞ సమితి పారిశ్రామికాభివృద్ధిసంస్థ (యునిడో) 7వ సమావేశంలో ప్రపంచ బ్యాంక్, యునిడో సహకార కార్యక్రమ డైరెక్టర్ ఎరిచ్ బెకర్ మాట్లాడుతూ ప్రస్తుతం 12 1 విస్తర్తిలో వున్న అభివృద్ధి చెందిన, వర్ధమానదేశాల వ్యత్యాసాన్ని తగ్గించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు లభించేటట్లు చూడవచ్చునన్నారు

2000 వ సంవత్సరం నాటికి యీ వ్యత్యాసాన్ని సగంవరకు తగ్గించేందుకు అధికార ప్రైవేట్ ఆర్థిక మూలవనరులనుండి లభించే పెట్టుబడులను ప్రస్తుతమున్న 480 కోట్ల అమెరికా డాలర్ల స్థాయి నుండి రెట్టింపు చేయవలసి వుంటుంది యునిడో సహకార కార్యక్రమం డిప్యూటీ డైరెక్టర్ అరూన్ కె దాసక్ అదే సమావేశంలో మాట్లాడుతూ యూరప్‌లో యూరోబాండ్ మార్కెట్ మాదిరిగా ప్రైవేట్ పెట్టుబడులను నేరుగా సంపాదించేందుకు వర్ధమాన దేశాలకు సహాయం అందించే కృషియాన్ని తీవ్రంగా యునిడో పరిశీలిస్తున్నదన్నారు.

వర్ధమాన దేశాల ఆర్థిక వనరులను, ప్రజల స్థితిగతులను మెరుగుపరిచేందుకు అవసరమైన ఆర్థిక వనరులు అధికార వర్గాలనుండికాక ప్రైవేటు వర్గాలనుండే రావాలని బేకర్-జూస్టు ప్రతిపాదిస్తున్నట్లు స్పష్టంగా అయన మాటలే తెలియ చేస్తున్నాయి.

ఆర్థిక సంస్థలద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను అందచేసే విధానాన్ని నిర్జయించే పెట్టుబడిదారీ ప్రపంచంలో బలమైనదైన అమెరికా ప్రభుత్వ విధానానికి యిది అనుగుణంగానే వున్నది. బ్యాంకులు అభివృద్ధి చెంది కొద్ది వర్ధమాన దేశాలలో అమెరికా ఆర్థిక సంబంధాలు సహాయ ధోరణినుండి ప్రైవేటుపెట్టుబడులు పెట్టి ధోరణికిమారింది. 1960 దశకంలో వర్ధమాన దేశాలకులభించిన అమెరికా పెట్టుబడులలో సగ భాగం అధికార అభివృద్ధి సహాయం క్రింద లభించగా యిప్పుడిది 35 శాతంకన్నా తక్కువగా వున్నది (ఈ న్యూరోత్థిపీల్డు, న్యూయార్క్ రివ్యూ ఆఫ్ బుక్స్, 1976 జూన్ 24)

ఎకనామిక్స్ టైమ్స్ పత్రిక డిసెంబర్ 6వ తేదీ సంపాదికియలో యిదే అంశాన్ని ప్రస్తావించింది అంతర్జాతీయ వాతావరణంలో మార్పు వచ్చింది ఈ విషయాన్ని సంస్థల ద్వారా లభించే అంతర్జాతీయ ఆర్థిక సహాయం పాత్ర తగ్గిపోయి వాణిజ్య లావాదేవీలు పెరగటమే దీనికి రుజువు చేస్తుందని ఆ సంపాదకీయంలో తెలిపారు.

వర్ధమాన దేశాలు ప్రతి సంవత్సరం తమ పారిశ్రామిక అమ్మకాల విలువలో ఒక శాతాన్ని వేరుగా వుంచినట్లయితే వర్ధమాన సమాజాల త్వరితగతిన పారిశ్రామికాభివృద్ధిని సాధించేందుకు అవసరమైన నిధులు లభ్యం కాగలవని యునిడో సమావేశ ప్రసంగంలోనే బేకర్ జూస్టు అన్నారు.

ఈప్రకటనలోని రెండుముఖ్యమైనఅంశాలను గుర్తించవచ్చును (ఎ) పారిశ్రామిక అమ్మకాల విలువలో ఒక శాతాన్ని గురించి చెప్పటంద్వారా అంక్టాడ్ వాలుగవ సమావేశంలో అభివృద్ధి చెందిన దేశాల మొత్తం జాతీయోత్పత్తి (జి. యన్ పి.) లో ఐక శాతాన్ని సహాయంగా అందచేయాలని వర్ధమానదేశాలు చేసిన డిమాండ్‌ను ప్రపంచ బ్యాంకు, యునిడో అధికారి నీరు కార్చారు. (ఈ విషయాన్నిమరుగునపరచేందుకు పదాల గారడీ చేశారు.) అయితే యీరెంటికీ చాలా

మార్పును తీసుకొని రాలేకపోయింది.

గత ఎంపవత్సరం వాషింగ్టన్‌లో జరిగిన బ్యాంకు వార్షిక సమావేశంలో బ్యాంక



వరంగల్‌లో 'విశాలాంధ్ర బుక్ హౌస్'ను ప్రారంభిస్తున్న కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. వెంకట్రామయ్య.

ఉన్నత ప్రమాణాలుగల సోవియట్ శాస్త్రీయ, సాంకేతిక ప్రచురణలు

విశాలాంధ్ర బుక్ హౌస్‌ను ప్రారంభిస్తూ కాకతీయ విశ్వ విద్యాలయ వైస్ - ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. వెంకట్రామయ్య ప్రశంస

రెండవ సంచార వ్యానుకు శ్రీ చాడా వాసుదేవరెడ్డి ప్రారంభోత్సవం

వరంగల్ జనవరి 15

ఉన్నత ప్రమాణాలతో ఆకర్షణీయంగానూ అల చౌకగానూ కాత్త, సాంకేతిక గ్రంథాలను విడుదలచేస్తున్న సోవియట్ ప్రచురణాలయ సంస్థలను అభినందిస్తూ, వీటిని మన విశ్వ విద్యాలయాలు, కాలేజీలు ఎక్కువగా వినియోగం చేసుకోవాలని కాకతీయయూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె వెంకట్రామయ్య ఈనెల 11 న ఇక్కడి ఎంపిఇడారులో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారి ఆధ్వర్యంలో విశాలాంధ్ర బుక్ హౌస్‌ను ప్రారంభోత్సవంచేస్తూ అన్నారు

ఈ సందర్భంగానే రెండవ సంచార పుస్తక ప్రదర్శన వ్యానుకు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ చాడా వాసుదేవ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

మనదేశంలో విద్యావంతులు 30 శాతం మాత్రమేనని, ఆంధ్రప్రదేశ్‌లో 25 శాతమని రాష్ట్రంలోని ప్రజలను అక్షరాస్యులు గావించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పథకాలను రూపొందిస్తున్నదనీ, వాటిని జయప్రదంచేయటానికి గ్రంథాలయాలు, స్వచ్ఛందసంస్థలు అందరూ కృషి చేయాలని శ్రీ వెంకట్రామయ్య ఉద్బోధించారు. అట్టి కృషిలో చైతన్యాన్ని పెంపొందించేందుకు పుస్తకాలను ప్రచురించి చౌక ధరలకు అందజేస్తూ దీర్ఘకాలంగా పనిచేస్తున్న విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారిని అభినందిస్తూ, ఈ బుక్ హౌస్‌నువరంగల్ ప్రజలు అభిమానించగలరనే అశాభావాన్ని వెలిబుచ్చారు.

సభకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ చైర్మన్ శ్రీ ఎన్. గిరిప్రసాదరావు అధ్యక్షత వహించారు.

వేదికపై శ్రీయుతులు వెంకట్రామయ్య, చాడా వాసుదేవరెడ్డి ఆసీనులయ్యారు.

ఈ సభకు వలపురు పెద్దలు ప్రముఖులు హాజరయ్యారు. తొలుత విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ మేనేజర్ శ్రీ పి. పి. జోషి ముఖ్య అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు.

వ్యాను ఏర్పాట్ల పట్ల దానిని ప్రారంభోత్సవం చేసిన శ్రీ చాడా వాసుదేవరెడ్డి సంతృప్తి వ్యక్తంచేస్తూ, ఇలాంటి ఏర్పాట్ల ద్వారా గ్రామసీమలలో నివసిస్తున్న 9 శాతం మనదేశ ప్రజలకు ప్రయోజనం చేకూరగలదని అభినందించారు.

త్వరలో జిల్లా గ్రంథాలయ సంస్థ తరపున కూడా యిలాంటి వ్యాను ఏర్పరచి, గ్రంథాలను అందజేసే కార్యక్రమం చేపడతామన్నారు

శ్రీ గిరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజలలో విద్య, వైజ్ఞానికాభివృద్ధికి, రాజకీయ చైతన్యం పెంపొందించడానికి ఒక పవిత్ర అశయంతో తమసంస్థ కృషిచేస్తున్నదనీ, తమకులాభాలు ప్రధానం కాదనీ, నష్టాలు వచ్చినా ఈ ప్రజాహిత కార్యక్రమాన్ని కొనసాగించుతున్నామని, వరంగల్‌లోని విద్యాలయాలు, ప్రజలు బుక్‌హౌస్‌ను అభిమానించి ప్రోత్సహించగలరని నమ్మకం తమకున్నదని చెప్పారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యర్. వెంకట్రామయ్య మాట్లాడుతూ విజ్ఞాన దాయకమైన గ్రంథాలనుఅందించే బుక్‌హౌస్ యిప్పటికైనా పట్టణంలో ప్రారంభిందడం హర్షణీయమని అందరి అభిమానాలతో దినదినాభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తంచేశారు.

బుక్‌హౌస్‌ను, వ్యాన్‌ను ప్రారంభోత్సవం చేయుటకు అంగీకరించిన శ్రీ కె వెంకట్రామయ్యకు, శ్రీ చాడా వాసుదేవరెడ్డికి సభకు విచ్చేసిన పెద్దలకు శ్రీ జోషి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న విశాలాంధ్ర విజ్ఞానసమితి అధ్యక్షులు శ్రీ ఎన్. గిరిప్రసాద్.

కృష్ణాడివిజన్‌లో గుర్తింపు పొందడంలో మజ్దూర్ యూనియన్ విఫలం

ఆర్. టి. సి. కార్మికుల కోర్కెల పరిష్కారానికై యాజమాన్యంచే ఎంప్లాయీస్ యూనియన్‌కు ముసాయిదా ఒప్పందం అందచేత

గుంటూరు సభలో యూనియన్ నాయకుల వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు జనవరి 15

ఆర్ టి సి కృష్ణా డివిజన్‌లోగుర్తింపు ఎన్నికలలో ఎంప్లాయీస్ యూనియన్‌తో పోటీ పడిన నేషనల్ మజ్దూర్ యూనియన్‌కు తగిన ఓటింగ్ బలం లేనందువల్ల వారికి గుర్తింపు నిరాకరిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు చేసింది, దీనితో హైదరాబాద్, కరీంనగర్ పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు డివిజన్‌లలో ఎంప్లాయీస్ యూనియన్‌తో ఫ్రాంచైజ్ చేసిన మజ్దూర్ యూనియన్ చిత్తుగా ఓడిపోయిందని ఎ పి యస్. ఆర్ టి సి ఎంప్లాయీస్‌యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అర్ సి. రంగారావు యిటీవల యిక్కడ చెప్పారు

ఈనెల 14 వ తేదీన జరిగిన గుంటూరు 1 2 డిపోల ఆర్ టి. సి. కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

ఆర్ టి. సి. కార్మికులను సమైక్యపరచి వారి హక్కులను సాధించుటలో విశేష ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిన ఎ పి. యస్. ఆర్ టి సి. ఎంప్లాయీస్ యూనియన్‌కు వెరిఫికేషన్‌లో అఖండ విజయాన్ని చేకూర్చి, నేషనల్ మజ్దూర్ యూనియన్ తిరిగి కార్మికులను గందరగోళ పర్చకుండా గౌరవంగా సేవ్వలని గుంటూరులో ఈనెల 12 వ తేదీన జరిగిన ఆర్. టి.సి. కార్మికుల సభలో నాయకులు విజ్ఞప్తి చేశారు.

యూనియన్ పూర్వాధ్యక్షులు శ్రీ వల్లూరి గంగాధరరావు అధ్యక్షత వహించారు.

ఎ.పి యస్ ఆర్ టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అర్ సి. రంగారావు యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికల ప్రచార సభను ప్రారంభించారు.

యూనియన్ మేనేజిమెంటులో కార్మికుల సమస్యల పరిష్కారము చేసుకొనవలసిన అగ్రిమెంట్‌పై సంతకాలు చేయుట, వెరిఫికేషన్ మధ్యగల సంబంధాలను శ్రీ రంగారావు వివరించారు.

ఆర్.టి.సి కార్మికుల వేతనాల పెంపుదల నేటి ప్రధాన సమస్య అని అంటూ యూనియన్‌కూ, మేనేజిమెంటుకు మధ్యవున్న గతఅగ్రిమెంట్ 1975అక్టోబరుకు పూర్తి అయిందని తెలియచేశారు

అంతకు ముందే యూనియన్ తరపున మేనేజిమెంటుకు ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ మెమొరాండం ఇచ్చినదని శ్రీ రంగారావు వెల్లడించారు.

ఈ మధ్యనే జనరల్ మేనేజరు శ్రీ ప్రభాకరరావు చేసిన పత్రికా ప్రకటనలో కార్పొరేషన్ మేనేజిమెంటే యూనియన్‌తో సంప్రదింపులు జరుపుతున్నదని ఆర్ టి సి కార్మికులకు 19 నుండి 60 రూపాయల వరకు వేతనాలు పెరుగుతాయని అన్నారు

పెరిగిన వేతనాలు బకాయిలు 1976 జనవరి నుండి యిస్తామని, గ్రూప్ ఇన్‌స్యూరెన్సు స్కీము ఫెర్‌ఫార్‌మెన్సు స్కీము కర్చిస్తున్నామని జనరల్ మేనేజరు శ్రీ ప్రభాకరరావు ఈ ప్రకటనలో వివరించారని అని శ్రీ రంగారావు స్పష్టంచేసి యిదస్సీ కలిపి తయారుచేసిన అగ్రిమెంటు బిల్లు ముసాయిదా మేనేజ్‌మెంట్ యూనియన్ చేలికిచ్చింది అని అంటూ పరిష్కరించవలసిన సమస్యలు తెలపవలసి వున్నందున యూనియన్ అగ్రిమెంట్‌పైన సంతకాలు చేయలేదని అని సర్వీసు పెంపుకై (సర్వీసునుబట్టి అదనంగా యిచ్చు యింక్రిమెంట్లు, గ్రూప్ ఇన్‌స్యూరెన్సుస్కీములో కార్మికులు బచ్చికంగా చేరు అవకాశం కలిగించాలని, ఎంప్లాయీస్ యూనియన్ కోరుతున్నదని అగ్రిమెంట్ కాలపరిమితిని పెంచాలని మేనేజ్‌మెంట్ అంటుంటే యూనియన్ పెంచరాదని పోరుతున్నదని వివరించుతూ, అప్లీడ్. ఎ పి యంలో కూడా ప్రభుత్వ ఉద్యోగులతోపాటు సమానంగా యిచ్చుటపైన ఆర్. టి. సి మేనేజిమెంట్ స్పష్టంగా ప్రకటించవలసి వున్నదని యీ విషయాలను కార్మికులకు అనుకూలంగా పరిష్కరించుకున్న తర్వాతనే ఎంప్లాయీస్ యూనియన్ అగ్రిమెంటుపైన సంతకాలు చేయ నిర్ణయించినదని శ్రీ రంగారావు స్పష్టంచేశారు

అందువలనే ఆర్. టి. సి. మేనేజ్‌మెంట్ అగ్రిమెంటును యూనియన్‌కిచ్చి నప్పటికీ సంతకాలు చేయలేదని, ఆర్. టి సి. కార్మికుల ఐక్యతనూ, బలాన్ని ప్రదర్శించిన తర్వాతనే అనగా యూనియన్ గుర్తింపు ఎన్నికలలో అత్యధిక బలంతో విజయం సాధించుటద్వారానే కార్మికులకు అనుకూలంగా ఒప్పందాన్ని విజయవంతంగా రూపొందించుకోగలమని అందువల్ల రాష్ట్ర వ్యాపితంగా జరుగనున్న యూనియన్ గుర్తింపు ఎన్నికలలో ఆర్. టి సి. కార్మికులు పట్టుదలతో కృషిచేసి బ్రహ్మాండమైన విజయాన్ని సాధించాలని శ్రీ రంగారావు విజ్ఞప్తి చేశారు.

శ్రీ మహేంద్ర ప్రసంగం

కానమండలి సభ్యులు, ఎ. పి. టి యు సి. కార్యదర్శి శ్రీ కె యస్. మహేంద్ర ప్రసంగించుతూ 30 వేల సభ్యత్వంగల ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రంలోని అన్నిటికన్నా నిర్మాణయుతమైన, ఎ. పి. టి. యు. సి. కి సర్వకారణాలైన పెద్ద సంఘం అని అభినందించారు.

అఖిలభారత బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ పైనా, ఈస్టరన్ రైల్వే పర్మనెంట్ యూనియన్ పైనా, కార్మికుల బోనసుపైనా దాడులు జరుగుతున్న అవకాశం చూసుకొని, అనేక డివిజన్లలో వోడిపోయిన మజ్దూర్ సంఘం రాష్ట్ర వ్యాపితంగా ఎంప్లాయీస్ యూనియన్‌తో పోటీకి సిద్ధమైందని అన్నారు

ఈ పోటీ యూనియన్ కార్మికుల సమస్యలపైన కృషి చేస్తూ పోటీ పడుట లేదని రాజకీయ రంగులు మారుస్తూ అవకాశవాదులతో చేతులు కలుపుతూ, నిలకడలేని మజ్దూరు సంఘాన్ని వోడించి; మరొకసారి, ఆర్ టి. సి. కార్మికులు తమ కార్మికవర్గ చైతన్యాన్ని ప్రదర్శించాలని ఆర్. టి సి కార్మికుల కోర్కెల సాధనకు, అన్నివేళల అవసరమైన అండదండలు నిచ్చుటలో ఎ పి టి యు సి, అన్ని వేళలా సంసిద్ధంగా వున్నదని శ్రీ మహేంద్ర తెలియచేశారు.

కవర్డీ ప్రసంగం

ఎ పి యస్ ఆర్. టి సి ఎంప్లాయీస్ యూనియన్ చీఫ్ వైస్ చైర్మన్ శ్రీ యమ్ వి యస్ కవర్డీ నేషనల్ మజ్దూర్ యూనియన్, దాని నాయకుడు రామ్మోహన్ రావు అవకాశవాద, కార్మికవర్గ వ్యతిరేక వైఖరిని వివరిస్తూ, ఫ్లాజు 3, ఫ్లాజు 6; క్రింద రాష్ట్రవ్యాపితంగాగుర్తింపు, ఏ డివిజన్‌లో మెజారీ వుంటే ఆ డివిజన్నే గుర్తింపవాలని రెండు ఫ్లాజులను కలిపి కోరాడని, అది వోడిపోయిందని శ్రీ కవర్డీ తెలియచేశారు

శ్రీ రామ్మోహన్ కార్మికవర్గ వ్యతిరేక చర్యలను వివరించుతూ మజ్దూర్ యూనియన్‌కు ఎక్కడైనా గుర్తింపు కోరికను నెరవేర్చు కొనుటకు పడరానిపాట్లు పడుతున్నాడని చిత్తూరు ప్రైవేట్ బస్సు యజమాని శ్రీ త్యాగరాజులు మజ్దూర్ యూనియన్‌కో అధ్యక్షునిగా శ్రీ రామ్మోహన్‌రావు చెకాడని అన్నట బస్సుల జాతీయకరణ చేస్తున్న సమయంలో బస్సు డ్రైవర్లకు 6 అడుగుల 6 అంగుళాలు ఎత్తువుండాలను నిబంధనను, 5 అడుగుల 3 అంగుళాలకు హుర్రించుటలో లోపలవుండి మోటారు ఫెడరేషన్, బయట ఆర్. టి సి ఎంప్లాయీస్ యూనియన్ పోరాడి సాధించినవని తెలియచేశారు.

1975 లో ఇదే గుంటూర్లో వెరిఫికేషన్‌లో రెండవ దెబ్బను ఆర్. టి. సి కార్మికులు కొట్టారని, ఇప్పుడు రాష్ట్ర వ్యాపితంగా జరుగనున్న వెరిఫికేషన్ పోరాటంలో ఆర్ టి సి. కార్మికులు ఏ పి యస్ ఆర్. టి సి. ఎంపాయీస్ యూనియన్‌ను అత్యధిక మెజార్టితో గెలిపించి విచ్ఛిన్న కారులను, పోటీ యూనియన్‌కు స్థానంలేదని రుజువు చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు

ఏ పి. యస్. ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ వుజ్జ్వల సాంప్రదాయాలు కార్మికవర్గచైతన్యదాయకత్వంగా వివరించుతూ ప్రైవేట్ బస్సు సర్వీసులను రాష్ట్ర వ్యాపితంగా జాతీయం చేయాలని పోరాడటంతో పాటు హైదరాబాదులో మున్సిపల్ కార్మికులు, రాష్ట్ర వ్యాపితంగా యస్ టి వోలు సమ్మె చేసినప్పుడు వారి కోర్కెలకు తోడ్పాటు ప్రకటిస్తూ సానుభూతి సమ్మెలు చేయాలని ఇదే రామ్మోహన్‌రావు ముందుగా నోటీసు యివ్వకుండా యితర కార్మికుల సమ్మెకు సానుభూతి సమ్మె చేసినందుకు గుర్తింపును రద్దు చేయాలని కోరారని శ్రీ కవర్డీ చెప్పారు

ఏ పి యస్.ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్‌కు వెరిఫికేషన్‌లో కార్మికులు గెలిపించి, క్షేత్రంగా అగ్రిమెంట్ పైన సంతకం చేయుటకు వీలుగా ఘన విజయాన్ని చేకూర్చాలని శ్రీ కవర్డీ విజ్ఞప్తి చేశారు

శ్రీహరిరావు మాట్లాడుతూ నేషనల్ మజ్దూర్ యూనియన్, నిత్యం చేస్తున్న అబద్ధ ప్రచారాన్ని అవకాశవాద కార్మికవ్యతిరేక చర్యలను వివరించి కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్న కార్మికవ్యతిరేక రామ్మోహన్‌రావులాని కార్మికవర్గం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ యస్. అబ్రహంమాట్లాడుతూయూనియన్ గుర్తింపు, పే స్కేల్సు తెచ్చుకొనుటకు కార్మికవర్గం ఐక్యత ప్రధాన మని పేర్కొని, కొత్తగా యూనియన్‌లో చేరుతున్న సభ్యులకు ఎ. సి, యస్ ఆర్ టి సి. వుజ్జ్వల పోరాట చరిత్రను, సాంప్రదాయాలను త్యాగనిరతిని వివరించాలని విజ్ఞప్తి చేశారు.

అల్లనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎ. సుబాన్ ఉర్దూలో ప్రసంగించారు

సదధ్యక్షులు శ్రీ వల్లూరి గంగాధరరావు ప్రసంగిస్తూ సర్వీసు పెంపుదల ఎద్దతి చాలామంది కార్మికులకు లాభిస్తుందనీ, అంటూ రవాణాశాఖ మాత్యులు ఆర్ టి. సి కార్మికులకు ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరువుభత్యం నిర్ణయించినట్లు గుంటూరులోనే కార్మికులకు చెప్పారని, కాని దాన్ని ఇంతవరకు అమలు జరపకపోవటం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు

ఫిబ్రవరి మొదటి వారంలో జరుగనున్న యూనియన్ గుర్తింపు ఎన్నికలలో ఆర్ టి. సి కార్మికులందరూ హస్తం గుర్తుకు ఎ. సి. యస్. ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్‌కు అఖండ విజయాన్నిచేకూర్చి కార్మికవర్గ ఐక్యతను, చైతన్యాన్ని పాటించాలని విజ్ఞప్తి చేశారు

ఎ పి. యస్ ఆర్ టి. సి ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ రాములు నైటవుట్ అలవెన్సు, చెప్పులకు బదులు డబ్బులు ఇవ్వాలని, నైట్ షిఫ్టు అలవెన్సు ఇవ్వాలని వన్‌మాన్ సర్వీసు అలవేషన్ చేయువారి అలవెన్సు 18 పైసలనుంచి 1 రూపాయికి పెంచాలని కరువుభత్యం పెంచనందుకోసం కొన్ని తీర్మానాలను ప్రతిపాదించగా కార్మికులు ఏకగ్రీవంగా ఆమోదించారు. హస్తం గుర్తుకే మన వోట్లు ఎంప్లాయీస్ యూనియన్‌కే మన వోట్లు అను నినాదాలు ప్రతిధ్వనుల మధ్య సభ విజయవంతంగా ముగిసింది

చిలకలూరిపేటలో కొత్త రేషన్ కార్డులకై విజ్ఞప్తి

చిలకలూరిపేట జనవరి 10

గుంటూరుజిల్లాలో 60 వేల జనాభాగల చిలకలూరిపేట పట్టణంలో పందొమ్మిదవ వరిపిణికై కొత్త రేషన్ కార్డులు పంచి పెట్టాలని, మొత్తం పందొమ్మిదవ కోటాను సూపరిడజార్‌వారి సరఫరా చెయ్యాలని, రాష్ట్ర సర్వరావుపేట తాలూకా అధికారులు, క్షేత్ర కార్యకర్తలు గైకొనాలని, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కరణం నరసింగరావు, యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ చెరుకు పల్లి రామమోహనరావు, ఎడ్యాక్టివ్ ఫెడరేషన్ కన్వీనర్ శ్రీ గంధవరపు ఆంజనేయులు ఒక ప్రకటనలో కోరారు.

పందొమ్మిదవ పంచేందుకై పురపాలక సంఘంవారి సహకారంతో అదాయాన్నిబట్టి తరగతులవారీగా ప్రభుత్వం కార్డులు ఎంచి నాలుగు సంవత్సరాలైనది యీ కాలంలో 3 సార్లు పట్టణంలో పెద్ద అగ్నిప్రమాదాలు జరిగి సుమారు 200 యిళ్లు అన్నికి అహుతైపోయి, చాలా మంది రేషన్ కార్డులు కోల్పోయారని అనేక మార్పులు కూడా జరిగాయని వారా ప్రకటనలో తెలిపారు.

అలాగే పందల సంఖ్యలో ఉద్యోగులు బదిలీలయి, కొత్తగా వారొచ్చారని వారికి కార్డులులేవని, ఇంకా చాలా కార్డులు యీ నాలుగేళ్ళ కాలంలో తిరిగిమై పోయాయని, ప్రభుత్వం వియమించిన ఏ వ్యాపారికి నిర్దిష్టమయిన షాపులేదని, అందువల్ల పందొమ్మిదవ అందరికీ, సక్రమంగా అందటం లేదని, కనుక పై విధంగా పెంచనే తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రకటనలో కోరారు.

విజయవంతమైన కుటుంబనియంత్రణ

"ఇండియా వెస్ట్" పత్రికకు ప్రధాని ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ జనవరి 14

ఇటీవలి కాలంలో కుటుంబ నియంత్రణ పద్ధతులను చేపట్టిందున అది చాలా విజయవంతమైందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు

దీనికి పెద్దఎత్తున రాయితీలు ప్రత్యేకంగా పెద్ద కుటుంబంగల శ్రీ నందీ లభిస్తున్నదని ఇండియా వెస్ట్ అనే పత్రికకు కాంపోర్నియా నందీ ప్రచురిస్తున్న దానికి ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ మురార్జీ, శ్రీమతి మురార్జీగారు యిచ్చిన యింటర్వ్యూలో ఆమె తెలిపారు.

ఇందులో బలవంతమేదీ లేదని, ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టే ప్రయత్నం చేయుచున్నదని ఒకప్రశ్నకు ప్రధాని సమాధానమిచ్చారు

కార్యక్రమం అమలు నిరాటంకంగా కొనసాగుతోందని అన్న విధానాలు యంత్రాంగానికి వదిలితే అవి దాని ఫలితాలను చూడకుండానే ఉపయోగం పెడతారనే మాట వాస్తవమేనని ఆమె అన్నారు

అంతర్జాతీయ ఎగుమతి పాదించిన విజయాలు దేశాన్ని సౌభాగ్యపథకాలు మరియు పథకాలు ఆర్థికస్థితిని దాటియాలని వైఖరి గమనించినట్లు, విద్యావ్యాప్తి మున్నగు అంశాలపై ఇంటర్వ్యూ జరిగింది

కొన్ని రాజకీయ గ్రూపులు దీనిని ఆసరాగా తీసుకొని కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని వక్రీకరిస్తున్నాయని ఇటీవల ఢిల్లీలో ఐదిపిల్లలకా దగ్గు నిరోధానికి మందు యిచ్చినప్పుడు భయభ్రాంతులు వ్యాపింపజేశారని ఆమె అన్నారు

యువతులు, యువకులు కుటుంబ నియంత్రణను గట్టిగా బలపరుస్తుండగా అత్తలు వ్యతిరేకిస్తున్నారని, కుటుంబ నియంత్రణ దుర్నీతిని ప్రోత్సహిస్తుందని వారి భయమని అది వాస్తవం కాదని ప్రధాని అన్నారు

ఎవరికైనా ఒకవేళ అటువంటి ఉద్దేశ మున్నచో దాని నిదేర్చుకోవడానికి పిలుపద్దరులున్నారున్నారు నీతిమాలిన కుటుంబ నియంత్రణ దుర్నీతివలనూనా చేయరని కాని ఒక సమాధాన వ్యవస్థలో ఎలి ఒక్కటి రాజకీయమయిందని ఆమెఅన్నారు

భారత జనాభా అదనంగా 25 కోట్లు అనగా అమెరికా అంతటి జనాభా వచ్చి చేరిందనీ, అమోఘమయిన వాస్తవాలతో ప్రపంచమంతా కార్యక్రమపట్ల శ్రద్ధవహించటంలేదని ఆశ్చర్యం వెలిబుచ్చుతున్నారని, మేము కార్యక్రమం ప్రారంభించగానే ప్రజలను బలిష్ఠంత పెడుతున్నారని అంటున్నారని శ్రీమతి గాంధీ చెప్పారు.

అత్యవసర పరిస్థితి ఓపియమే కాకుండా దేశంలో జరిగే ప్రతి విషయాన్ని విదేశాల్లో వక్రీకరించి చెప్పడం జరుగుతున్నదని ప్రధాని అన్నారు

ఎర ఇండియన్‌లకు పట్టిన గతిగానీ, అంతఃపురంలో జరిగేఘటనలు గానీ, భారత పత్రికలు గానీ ప్రజలకు ప్రచురించడం ఎందుకేతనగా ఇవి అమెరికా వాస్తవ చిత్రీకరణ కాదు మొదటి నుండి విదేశాల్లో గాంధీను గురించి ఆశ్రద్ధ తదితర ఓపియాలను మాత్రమే చెపుతూ వచ్చారు బ్రిటిష్ హయాంలో ఖాదీలో ఎటా కరుసలో ఎంతో మంది చనిపోయే వారు 1948 కరువుల్లోనే 3 కోట్ల మందికి పైగా చనిపోయారు కాని స్వాతంత్ర్యం అనంతరం అటువంటి దేమీ జరుగలేదని శ్రీమతి గాంధీ అన్నారు

దుష్ప్రచారమైన విషయే మేమంటే పత్రికల్లో వచ్చినది వాస్తవమని పిదేశాల్లోని పాఠకులు నమ్ముతున్నారని ఆమె అన్నారు

మేధో పలస నివారణకు

ఇతర దేశాలకు మేధావుల వలసను నివారించేందుకు కొంత ఏమైనా ప్రయత్నిస్తున్నదా అని ప్రశ్నించగా వారిలో దేశభక్తి పెంపొందించే ప్రయత్నమూ, లేదా యిక్కడి ఎని పరిస్థితులు మెరుగుపరచే ప్రయత్నము ద్వారా మాత్రమే మేము ఏమైనా చేయగలమని, కాని ఉదు నిర్ణయం వారిదే నని ప్రధాని అన్నారు

ఇతర దేశాలు యిచ్చగలిగినంత ప్రోత్సాహాన్ని మేము ఇవ్వలేకపోవచ్చు ఇక్కడి గ్రూపు ప్రమోజనాలు అభివృద్ధి చెంది మాదిరాదా వాస్తవమే కొందరిని వెనక్కి రమ్మని మేము తరచుగా అహ్వానించాం. వారికి కొన్ని యిబ్బందులు వున్నాయి కొన్ని వాస్తవమైన యిబ్బందులే కాని ఎక్కువగా స్వభావానికి సంబంధించినవి. ఎందుచేతనగా వారు ఉన్నత జీవన ప్రమాణాలను లేదా సులభంగా సంపాదించడానికి అలవాటు పడ్డారు అదే యిబ్బంది తెచ్చిపెట్టేది అని ప్రధాని వివరించారు

ఏ దేశం లేదా వ్యక్తి యిబ్బందులను ఎదుర్కొనిదే అభివృద్ధి చెందలేదనేది నా సమాధానం అని ప్రధాని అన్నారు.

20 అంశాల కార్యక్రమంక్రింద సాధించిన విజయాలను ప్రధాని తమఇంటర్వ్యూలో తెలిపారు

ఫ్లాట్‌లో పారశాల, భవనాల నిర్మాణం నిమిత్తం అమెరికా వెళ్ళగానే అక్కడి భారతీయుల నుండి డబ్బు సేకరించే దస్యహాన్ని ప్రారంభిస్తామని ఈ పత్రికా దంపతులు వెల్లడించిన అభిప్రాయాన్ని ప్రధాని హర్షించారు.

మంత్రులందరికన్నా మించి శారీరకశ్రమ

ప్రస్తుతం లేదా గతంలోనూ కేంద్ర మంత్రివర్గంలోవున్న వారందరికన్నా ఎక్కువ శారీరక శ్రమ తాను చేయాలనని ప్రధాని శ్రీమతి గాంధి మురార్జీ దంపతులకు సమాధానంగా చెప్పారు.

అన్ని రాష్ట్రాలలో పైనికులను కలుసుకోవడం గురించి సాధ్యమైన ప్రదేశాలకు వెళ్ళడంలో కూడానని ఆమె అన్నారు.

ప్రధాని అయిన వెంటనే చైనా దూరాక్రమణ జరిగిన ఈశాన్య పర్వత ప్రాంతాలకు వెళ్ళిన ఏకైక వ్యక్తినని శ్రీమతిగాంధీఅన్నారు

హోం మంత్రికివిని వ్యతిరేకించినప్పటికీ అక్కడికి వెళ్ళాలనే ఆలోచనవచ్చి వెళ్ళిన వ్యక్తినని శ్రీమతి గాంధీ తెలిపారు.

నెల్లూరు జిల్లాలో 27 వేల మందికి ఇళ్ళస్థల పట్టాలు

నెల్లూరు జనవరి 15

నెల్లూరు జిల్లాలో 1976 ఏప్రిల్, డిసెంబరు కాలంలో బలహీనవర్గాలకు చెందిన వారికి 27 వేల ఇళ్ళస్థల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లాకలెక్టర్ శ్రీ సి. అర్జునరావు తెలిపారు

ఇటీవల తుపానువల్ల నెల్లూరు, కావలి పట్టణాలలో పల్లపు ప్రాంతాలలో నివసించే 2500 కుటుంబాలను ఖాళీచేయించి వారికి ప్రత్యేక కాలనీలలో పునరావాసం కల్పించబడింది, యీ కాలనీలలో గృహనిర్మాణ పనులకు ఆర్థిక సహాయం కూడా చేయడం జరుగుతోందని శ్రీ అర్జునరావు చెప్పారు.

కేరళలో రోజుకు 200 గ్రాముల బియ్యం రేషన్

తిరువనంతపురం, జనవరి 14

కేరళలో రోజుకు బియ్యం రేషన్ 200 గ్రాములకు ప్రత్యేకమంగా పెంచబడింది ప్రస్తుతం ఈ రేషన్ 100 గ్రాములు వుంది

ఇది వచ్చే వారం నుండి అమలులోకి వస్తుందనీ ప్రస్తుతానికి మూడు వారాల పాటు యిది అమలులో వుంటుందని అధికార ప్రకటన తెలియజేస్తున్నది.

వారానికి కార్డు ఒక్కింటికి అదనంగా యిచ్చే రెండు కిలోల బియ్యం సరఫరా కూడా కొనసాగుతుందని తెలిపింది.

బోట్స్‌వానాపై శత్రుచర్యల విరమణకై రొడీషియాకు ఆదేశం

—భద్రతా సంఘం తీర్మానం

న్యూఢిల్లీ రా. స, జనవరి 1 లో జరుపుతున్న శత్రుచర్యలను తక్షణమే పూర్తిగా విరమించాలని భద్రతాసంఘం నిన్న రాత్రి ఒక తీర్మానం ద్వారా అదేశించింది

15 మంది సభ్యులుగల యీ సంఘంలో తీర్మానానికి అనుకూలంగా 13 మంది ఓటు చేశారు బ్రిటన్, అమెరికాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

బోట్స్‌వానాకు వ్యతిరేకంగా రొడీషియా

రొడీషియా విమానం కూల్చివేత

మాపుటో, జనవరి 15

మొజాంబిక్‌లోని గడా ప్రాంతాలపై దాడికి 10 రొడీషియా విమానాలు ఒక హెలికాప్టర్ ప్రయత్నించిన సందర్భంగా ఒక విమానాన్ని కూల్చివేయడం జరిగిందని మొజాంబిక్ వార్తా సంస్థ తెలిపింది విమానంలో వున్న నలుగురు సిబ్బందిమంటల్లో చాలి చనిపోయారు

అయితే అగ్నేయ రొడీషియాప్రాంతంపై తమ విమానం ఎగురుచుండగా శత్రుదేశం నుండి తమ సైనిక విమానాన్ని ఒక దానిని కూల్చివేశారని రొడీషియా ప్రకటించింది

రాజమండ్రి మున్సిపాలిటీ

9-1-77 విశాలాంధ్ర 8 వ పేజీ లోని 1, 2 కాలములలో ప్రకటించిన రాజమండ్రి మున్సిపాలిటీకి సంబంధించిన రెండు నోటీసులో రెండర్లు తీసుకొనుట లేదే 3-1-77గా ప్రకటించ బడినది దానిని 31-1-77 గా చదువుకొన గోర్తాము.

కమిషనర్ & స్పెషల్ ఆఫీసర్,
రాజమండ్రి మున్సిపాలిటీ.

టెండరు

ప్రకాశం జిల్లా త్రోవగుంట గ్రామ పంచాయతీకి పూడ్చు చెత్త ఒండి సప్లయి చేయుటకు ది 21-1-77 సాయంత్రం 4 00 గంటవరకు పంచాయతీ కార్యాలయములో టెండర్లు తీసుకొనబడును డిపాజిట్టు వంద రూపాయలు మిగతా వివరములు ఆఫీసు పని వేళలందు తెలిసికొనవచ్చును.

డి. వెంకటేశ్వరరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
గ్రామ పంచాయతీ,
త్రోవగుంట, ఒంగోలు తాలూకా
10.1.77

టెండరు నోటీసు

గ్రామపంచాయతీ కార్యాలయము
స్వర్ణ

ప్రకాశం జిల్లా చీరాల తాలూకా, స్వర్ణ గ్రామపంచాయతి తాలూకు మీనియల్ సిబ్బందికి అవసరమగు దుస్తులు 1976-77 ఎంపత్సరములకు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు ది 24-1-77 సాయంత్రం 3 గంటలకు అందు

కాంగ్రెసుతోసహా ప్రజాతంత్ర ప్రగతిశీల శక్తుల ఐక్యతకు కృషి

ఈ లక్ష్యసాధనకు ఐక్యతా పోరాట విధానాన్ని గట్టిగా కొనసాగించాలని శ్రీ చండ్ర రాజేశ్వరరావు ఉద్ఘాటన.

బెంగిళూరు జనవరి 13

కాంగ్రెస్‌తో సహా సకల దేశభక్తియుత ప్రజాతంత్ర ప్రగతిశీల శక్తుల ఐక్యతా నిర్మాణానికి గాను కాంగ్రెస్ పార్టీతో సంబంధాల విషయంలో ఐక్యతా పోరాట విధానాన్ని మరింత గట్టిగా కొనసాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు ఉద్ఘాటించారు.

ఇక్కడ జరుగుతున్న పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశంలో నిన్న ఆయన పై విధంగా నొక్కి చెప్పారు. సమావేశానికి పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాంగే అధ్యక్షత వహించారు.

30 మంది సభ్యులు, ఆహ్వానితులలో 33 మంది సమావేశానికి హాజరయ్యారు. పార్టీ కార్యదర్శి, కేరళ కాంగ్రెస్ నాయకుడు కె. యం. జార్జి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ తీర్మానాలు ఆమోదించారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు అంతర్జాతీయ జాతీయ పరిస్థితులపై నివేదిక సమర్పిస్తూ. అంతర్జాతీయ పరిస్థితి మనదేశంలోని దేశభక్తియుత ప్రగతిశీల శక్తులకు సానుకూలంగా కొనసాగుతున్నట్టు నొక్కి చెప్పారు

ఆర్థిక రంగంలో, గత కార్యవర్గ సమావేశం పేర్కొన్న సానుకూల, వ్యతిరేక లక్షణాలు కొనసాగుతున్నాయి. అయితే ప్రతికూల అంశాలు మరింత కొట్టవచ్చినట్లుగా ముందుకు వచ్చాయి

అనేక యితర విషయాలతో బాటుగా, ధరలు పెరుగుదల సృష్టించిన అత్యంత తీవ్ర పరిస్థితిని ఆయన వివరించారు ద్రవ్యోల్బణం తిరిగి తలఎత్తుకొంది ఫలితంగా అత్యవసర పరిస్థితివల్ల సాధించిన అత్యంత ప్రధాన ఫలితాలలో దానికి ముప్పు ఏర్పడింది, సామాన్య ప్రజలు మరిన్ని తీవ్రకష్టాలకు గురికావడమే గాకుండా మొత్తం జాతీయ ఆర్థిక వ్యవస్థకే ప్రమాదమేర్పడింది.

అలానే ప్రజాతంత్ర ప్రమాణాలను బాహాటంగా ఉల్లంఘిస్తూ ప్రజాతంత్ర సంస్థలను దెబ్బతీస్తూ దేశరాజకీయ జీవనాన్ని విచ్ఛిన్న చేస్తున్న తీవ్రవ్యతిరేక కార్యకలాపాలను ఆయన వివరించారు

కమ్యూనిస్టుపార్టీపై అభాండాలు వేసి, దాని పై అపరిమిత నిషేధించడంద్వారా కమ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాదాన్ని రెచ్చగొట్టడానికి కూడా కుయత్నాలు జరుగుతున్నాయి అన్ని దేశభక్తియుత ప్రజాతంత్రశక్తుల మధ్య పెరుగుతున్న ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి యిది ఉద్దేశించబడింది ప్రచార సాధనాలను ఉద్దేశ పూర్వకంగా దుర్వినియోగంచేయడం మన దేశ ప్రజాతంత్ర జీవనానికి పెద్ద ముప్పుగా తయారైందని ఆయన తెలిపారు.

ఇదంతా జరుగుతున్న సమయంలోనే మితవాద పార్టీలపై ఆంక్షలను సడలించడం జరుగుతోంది వాటి నాయకులను, కార్యకర్తలను విడుదల చేయడం జరుగుతోంది ఆ పార్టీల నాయకులు ఒకే ప్రతిపక్ష పార్టీ ఏర్పాటుకై రహస్యంగా దర్చాలు జరుపు

పునరాలోచించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు క్రిందస్థాయిలో స్థానిక రాష్ట్ర స్థాయిల్లో ప్రజాసమస్యలపై ఐక్యతా సమస్యకు సంబంధించిన కమ్యూనిస్టు పార్టీ పైఖరిని ఆయన పునరుద్ఘాటించారు

ప్రత్యేకంగా దేశరక్షణకు సమస్యపై కమ్యూనిస్టుపార్టీ నిరాహిస్తున్న ప్రజా ఉద్యమాలను గుర్తించి అయన వివరించారు

కమ్యూనిస్టుపార్టీ ప్రారంభించిన యీ ఉద్యమంకార్యాచరణ కార్యక్రమంపై అపార స్పందనవుంది దీనిపై జాతీయ ఏకాభిప్రాయం అభివృద్ధి చెందుతోంది మరింత ఎక్కువ మందిని సమీకరించి ఇంకా ఎక్కువ ఐక్యతను పెంపొందించేందుకు వీలుగా దానిని ముందుకు తీసుకెళ్ళి విస్తృతం చేయాల్సి వుందని అయన అన్నారు

కమ్యూనిస్టు పార్టీ ఏకశిలా సదృశంగా సుదృఢమైన ఐక్యంతో నిలిచి వుందని, దాని సభ్యత్వం, ఎదుకులాడి పెంపొందుతోందని, ప్రజా సంస్థలను నిర్మిస్తోందని అయన నొక్కి చెప్పారు

కమ్యూనిస్టు పార్టీని మరింత పటిష్టం చేసి, దాని స్వతంత్ర ప్రజా పునాదిని, పటుకుబడిని విస్తృతం చేయవలసిందిగా అయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితులలో దేశానికి ఇది ఎంతో అవసరమని అయన తెలిపారు

తుపాను బాధితులకు సహాయం

సహకారశాఖ సిబ్బందిచే

విజయవాడ జనవరి 13

ఆంధ్రప్రదేశ్ కొఆపరేటివ్ నాన్‌గెజిటెడ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కృష్ణాజిల్లా శాఖ ముఖ్యమంత్రి తుపాను బాధితుల సహాయార్థం రు 116 లక్షలను జిల్లా సహకార శాఖ ఆఫీసు శ్రీ సి. వి. రాయుడు ద్వారా జిల్లా కలెక్టరు శ్రీ సి. యస్. రావుకు అందజేశారు

కల్పలత సూపర్ బజారులో ధరలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు జనవరి 13

నాంపల్లి సేషన్ రోడ్డులో కల్పలత సూపర్ బజార్ ఇటీవల సమయదారులకు గోధుమ కిలో రు 1.37 లకు మసూరి బియ్యం కిలో రు 2.28 కు బహిరంగంగా అమ్ముతోంది

సెంట్రల్ సర్కిల్ కౌంటర్‌లో బహుముఖ బియ్యం కిలో రు 3.80 పైన్ బోలిపిన్ సంచిలో ఏ కిలో ఉచితంగా అంటే కాక పొంగాయి రవ్వ కిలో రు 2.10, మైదా కిలో రు 1.00 వాడి అభివృద్ధి కిలో రు 2.50 చొప్పున విక్రయిస్తున్నారు

రోజు సూపర్ కిలో రు 9.20 చొప్పున విక్రయిస్తున్నారు ఎమైనా చిన్నపిల్లల వస్తువులు పరిపోయినవారు సంక్రాంతి సంబరాలు మామూలుగావుండే ఎం. యస్. రెడ్డి

కల్పలత సూపర్ మార్కెట్ ఎక్కువ సంఖ్యలో సమయదారులను ఆకర్షిస్తోంది

ధరలు పెరుగుదలవల్ల మా ఎంప్లాయీస్ కడుపు మండి ప్రతి రోజు సాయంత్రం నిమిషం గంటలు బదులుగా ఎక్కువ గంటలకే మూసి వేస్తున్నారు నిరసన అమ్మకాలకు దెబ్బ తగిలిస్తున్నారు తెలుస్తున్నది.

కాంగ్రెస్, మృణాల్ సేన్, ఘటక్, బెనెగల్ చిత్రాలకు గిరాకీ

న్యూఢిల్లీ జనవరి 15

35 భారతీయ చిత్రాలను యుగోస్లావియా కొనుగోలు చేయనుంది

ఇందులో సత్యజిత్‌రే చిత్రాలు ఏథేన్ పాంచాలి, అరణ్య, బెనెగల్ చిత్రాలు అంకూర్, నిషాంత్, మంథన్, శ్రీ లక్ష్మీ నారాయణ శ్రీవాసన్‌ల చిత్రాలు, రాజ్ కపూర్ మేరా నామ్ జోకర్" ఉన్నాయి

ఈ చిత్రాలను యుగోస్లావియా పెరివి జన్‌లో 2 కోట్ల 40 లక్షల మందికి చూపుతారు

మృణాల్ సేన్, కే. యన్. రిత్విక్ ఘటక్ చిత్రాలను కూడా యిక్కడ గిరాకీ కనిపించింది 6 డాక్యుమెంటరీల దిగుమతికై లిప్యన్ (పోమ్యుల్) ఫిల్మ్ కంపెనీ ఫిల్మ్ డివిజన్‌తో ఒప్పందం చేసుకుంది

సత్యజిత్‌రే చిత్రాలు అపూర్ సంసార్‌ను పోర్చుగల్ కంపెనీ కొనగా అభినందనీయం ఫిల్మ్ కంపెనీ కొన్నది రే చిత్రాల అమ్మకానికి బెల్జియం, అరబ్ దేశాలతో చర్చలు సాగుతున్నాయి

సమాన్ హామ్, ప్రతిష్ఠాత్మక చిత్రాలను జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ కొనుగోలు చేసింది.

చిన్న చిత్రాల వారోత్సవం ఇక్కడ జరిపేందుకు జి. డి. ఆర్. ప్రతినిధి వర్గం యత్నిస్తోంది

స్మిత్‌కు బ్రిటన్, అమెరికా నూనె కంపెనీల వత్తాసు

అక్రా జనవరి 15

రొడీషియాలో ఇయాన్‌స్మిత్ తన విరుద్ధ ప్రభుత్వం కుట్రలకు కొన్ని బ్రిటిష్, అమెరికా నూనె కంపెనీల వత్తాసు ఉందని చెప్పడానికి తమ వద్ద పూర్తి సాక్ష్యాధారాలున్నట్టు మన ప్రభుత్వం వెల్లడి చేసింది

రొడీషియాపై జరిగిన ఆంక్షలను ఆ కంపెనీలు ఉల్లంఘిస్తున్నాయని తెలిపింది నిల్వ సౌకర్యాలు లేనందున నూనె సరఫరా తగ్గిందాని స్మిత్ కోరినంత స్థాయిలో దీని నూనె ఎగుమతి చేశారని పేర్కొంది.

రొడీషియాలో జాతీయవాదుల డిమాండను కాలదన్ని స్మిత్ ఇంకా అధికారంలో కొనసాగడానికి ఆ నూనె కంపెనీల వత్తాసే కారణమని స్పష్టం చేసింది

జరిగిన ఆంక్షలు అతి తీవ్రంగా వున్న 1976 జనవరి - జూలై మధ్య కాలంలో 187,608 టన్నుల నూనె పెట్రోలును రొడీషియాకు ఈ కంపెనీలు సరఫరా చేసినట్లు వివరించింది. షెల్, కాల్టెక్స్, మొబిల్ నూనె కంపెనీలన్నీ సరఫరా అనే చిన్న కంపెనీ ద్వారా ఎన్నెన్ని వేల టన్నుల నూనెను సరఫరా చేసాయో, ఆ ప్రకటన పూర్తిగా బయట పెట్టింది. ఆక్రమ సరఫరాలు తక్షణం ఆపాలని డిమాండ్ చేసింది

విదేశీ ప్రాబల్యం, వలసవాద వ్యతిరేక పోరాటంలో సన్నిహిత కృషి

—భారత్, లావోస్‌ల ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 13

వలసవాదం, విదేశీ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో సన్నిహితంగా కృషిచేయాలని భారత్, లావోస్‌లు నేటిరాత్రి ఎతిన జూయి

ప్రాంతీయ సుస్థిరతను సాధించేందుకు గాను వర్తమాన దేశాల మధ్య అత్యంత ఎక్కువగా ఆర్థిక సహకారానికి కృషి చేయాలని పేర్కొన్నారు

ఆధునిక కాలాల్లో అలీనవిధానం ప్రపంచ శాంతికి విశేషంగా తోడ్పడిందని అభిప్రాయపడ్డాయి

లావోస్ అధ్యక్షుడు సౌపానోవాంగ్ గౌరవార్థం జరిపిన విందులో రాష్ట్రపతి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహ్మద్ మాట్లాడుతూ జాతీయ ముక్తికై లావోస్ ప్రజలు జరిపిన మహత్తర పోరాటం భారతీయులకు తెలుసునని అన్నారు లావోస్‌లో దీర్ఘకాలంగా అరకొరవున్న అంధకార పరిస్థితి అంతమయింది నూతన, సుస్థిరత, సమైక్య లావోస్ యిప్పుడు ఆవిర్భవించిందని అయన పేర్కొన్నారు

అనంతరం, సౌపానోవాంగ్ మాట్లాడుతూ "సామ్రాజ్యవాద దురాక్రమణదారులకు వ్యతిరేకంగా జాతీయ విముక్తికి జరిగిన సాయుధ పోరాటంలో మా దేశానికి ప్రజలకు భారత్ నిరంతరంగా అత్యంత సహాయకారి గా వుందని తెలియజేశారు లావోస్‌పై కొన్నేళ్ల విధ్వంసం, అణుయుద్ధ పర్యవేక్షణను సంబంధించిన అంతర్జాతీయ కమిషన్‌లో భారత్ పాత్రను ఆయన ప్రశంసించారు

1973 డిసెంబరు 2 న లావోస్‌లో జాతీయ ప్రభుత్వం ఏర్పాటయినప్పటినుండి భారత్ నైతిక, పారాధిక తోడ్పాటును లావోస్‌కు అందజేస్తూనేవుంది ప్రత్యేకించి పొరుగుదేశం మా సరిహద్దును దిగ్బంధం చేసినందువల్ల మా దేశానికి తీవ్ర యిబ్బందులు ఎదురయినప్పుడు సాయం చేసిందని అయన వెల్లడించారు

వలసవాద శృంఖలాలనుండి దేశాన్ని విముక్తి చేసేందుకు మహాత్మాగాంధీ నేతృత్వాలు చేసిన కృషిని పేర్కొంటూ, భారత్ స్వాతంత్ర్యాయిన నాడు నేడు అధునిక దేశ స్థాయికి రూపు దిద్దుకుందని ఆయన అన్నారు.

పార్లమెంటు సభ్యుల ప్రతినిధి వర్గం మాస్కో చేరిక

మాస్కో, జనవరి 13

సౌహార్దపూర్వక ప్రపంచ కీలక సమస్యలపై రేపు ఇక్కడ ప్రారంభమై మూడు రోజులపాటు జరిగే అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడానికి 5 గురు భారత పార్లమెంటు సభ్యులతో ప్రతినిధివర్గం నేడిక్కడకు చేరుకొంది

భారత్‌కు ఎరువుల ఎగుమతికి మారిషస్ సంసిద్ధత

న్యూఢిల్లీ జనవరి 13

తమ వద్దనున్న మిగులు ఎరువులనుండి కొంతభాగం భారతదేశానికి ఇవ్వడానికి మారిషస్ సంసిద్ధతను తెలియచేసింది

భారత్‌తో వర్తకపడ్డ మారిషస్ వాణిజ్యపరిశ్రమల మంత్రి డా॥ దయానంద లాల్‌సంతోకీ భారత వాణిజ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. దరోపాధ్యాయకు విన్న తెలియచేశారు

ఇద్దరు మంత్రులు మారిషస్‌లోని సంయుక్త పరిశ్రమల పురోగతిని, వాణిజ్య మార్పిడిని గురించి చర్చించారు

1973 74 సంవత్సరంలో మారిషస్‌కు భారతదేశం రు. 3 89 కోట్ల విలువైన వస్తువులను ఎగుమతిచేసింది 1975 76 లో ఆ ఎగుమతులు రు. 6 47 కోట్లకు పెరిగాయి ఇప్పటికి తత్సంవత్సరం మొదటి 6 నెలలో ఎగుమతులు రు 4 89 కోట్లకు చేరాయి.

జనవరి 16 న నక్షత్రశాలకు ప్రారంభోత్సవం

బొంబాయి జనవరి 15

నెహరూ కేంద్రంలో రు 100 కోట్ల వ్యయంతో నిర్మించబడిన నక్షత్రశాలను జనవరి 16 న ప్రారంభోత్సవం జరుగుతుంది

గత డిసెంబర్ 12 న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ దీనికి ప్రారంభోత్సవం చేయాల్సి వుంది అయితే మహారాష్ట్ర గవర్నర్ అలియావర్ జంగ్ మృతి పట్ల శ్రీమతి గాంధి తన కార్యక్రమాలను రద్దు చేసుకొన్నారు

దేశంలో అత్యంత ఆధునాతనమైన ప్లానిటోరియంగా ఇది చెప్పబడుతోంది

జనవరి 16 న మాత్రం 4 ప్రదర్శనలు మాత్రమే వుంటాయని, సోమవారం నుండి ప్రతి రోజు 6 ప్రదర్శనలుంటాయని నక్షత్రశాల ఇన్‌చార్జి డైరెక్టర్ డా॥ ఎ. భట్నాగర్ తెలియ చేశారు.

రుణ విస్తరణను అరికట్టేందుకు రిజర్వుబ్యాంకు చెతీవ్రచర్యలు

—బ్యాంకర్ల సమావేశంలో గవర్నర్ శ్రీ పూరి ప్రకటన

బొంబాయి, జనవరి 13 ప్రధానోద్యోగుల రుణాలు తిరిగి తలఎత్తకుండా నిరోధించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు శ్రీ పూరి తెలియజేశారు

అంగీకార యోగ్యమైన పరిధిలో రుణ విస్తరణను అదుపు చేయడానికి వాణిజ్య బ్యాంకులపై రిజర్వు బ్యాంకు నేడు తీవ్రమైన ఆంక్షలను విధించింది

బ్యాంకర్ల సమావేశంలో రిజర్వు బ్యాంకు అధ్యక్షులు శ్రీ కె. ఆర్. పూరి పై విషయాన్ని ప్రకటించారు

జనవరి 14 నుండి ఎత్తివేసి ఒకటవ తేదీ మధ్యకాలానికి సంబంధించిన బ్యాంకుల ఇంక్రిమెంటల్ డిపాజిట్లపై 14 శాతాన్ని స్థంభింప చేయడం జరుగుతుందని అయన తెలిపారు. 17 సంవత్సరాల కాలంలో ఇంతటి తీవ్రమైన ఆంక్షలను విధించడం ఇదే ప్రథమం దేశ ఆర్థిక వ్యవస్థలో నిధులకు ఎదురూ చ్చునని ఆందనలు

గత సంవత్సరపు రుణ విస్తరణ రేటు కంటే అధికంగా ఈ సంవత్సరం రుణ విస్తరణ గణనీయంగా పెరగటం, ధరలు పెరుగుతున్న పూర్వ రంగంలో రిజర్వు బ్యాంకు ఈ చర్యలు తీసుకున్నది ఈ పరిణామాలు రిజర్వుబ్యాంకుకు ఆందోళన కలిగించాయి

తగినంత మొత్తంలో ఆహారధాన్యాలను నిల్వచేయాలన్న దృష్టితో ఆహారధాన్యాల నేకరణకు సంబంధించిన బ్యాంకుల రుణాలపై రిజర్వుబ్యాంకు ఎలాంటి ఆంక్షలు విధించకపోవడంవల్ల, ధాన్య సేకరణ రుణాలుమొత్తం బ్యాంకురుణాలలో 20 శాతానికి చేరుకున్నాయి

1976 కాలండర్ సంవత్సరంలో రుణ విస్తరణ 13.9 శాతం వుంది గత సంవత్సరం రుణ విస్తరణ 9.7శాతం మాత్రమే.

గత సంవత్సరం మార్చినుండి బోకు ధరం నూనె 8 శాతం పెరిగింది భారత్ ఆర్థిక వ్యవస్థ సర్వతో ముఖాభివృద్ధి సాధించిన ప్రస్తుత తరుణంలో ఈ పెరుగుదల న్యాయసమ్మతం కాదని రిజర్వు బ్యాంకు భావించింది.

నేడు ప్రకటించిన చర్యలు పరిశీలనలో పెట్టి వచ్చే ఏప్రిల్ 1 వ తేదీన రుణ విధానాన్ని తిరిగి పరిశీలించే అవకాశం వున్నది

ఈ మొత్తాన్ని వెంటనే చెల్లించక పోయినట్లయితే రుణాన్ని స్వీకరించేందుకు బ్యాంకులకు గల శక్తి తగ్గిపోతుంది

1976 కాలండర్ సంవత్సరంలో రు. 3700 కోట్లకు విస్తరించిన బ్యాంకు డిపాజిట్ల ప్రాతిపదికపై మార్జినల్ లేదా ఇంక్రిమెంటల్ రిజర్వుల దామాషా ద్వారా రుణవిస్తరణను అరికట్టటానికి ప్రయత్నించడం ఇది మొదటిసారి 1960 లో కొంత కాలంపాటు ఈ పద్ధతిని అనుసరించారు అయితే బ్యాంకుల డిమాండ్లు, కాలగర్భయ చెల్లింపులలో కొంతతాత్కాలిక రిజర్వ్యాంకులో నగదుగా నిల్వ వుంచాలన్న విధానాన్ని (ప్రస్తుతం 6 శాతం) అమలు పరుస్తూ పై విధానాన్ని రద్దు కోరారు. అయితే ప్రస్తుతం ఈ రెండు విధానాలు కొనసాగుతాయి.

బ్యాంకుల ఇంక్రిమెంటల్ డిపాజిట్లను 10 శాతాన్ని స్థంభింపజేయడంవల్ల రూ. మన్న 19 వారాలలో బ్యాంకుల డిపాజిట్ విస్తరణ నుండి రు. 70 కోట్లు రిజర్వు బ్యాంకు కుంగ నిరోధించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు శ్రీ పూరి తెలియజేశారు

ముడి సరుకుల ఉత్పత్తి క్రమంలో వున్న సరుకుల పూర్తిగా ఉత్పత్తి అయిన సరుకులపై ఇచ్చే రుణాల సందర్భంగా కోరే మార్జిను పెంచవలసిందని రిజర్వు బ్యాంకు వాణిజ్య బ్యాంకులను కోరింది ప్రస్తుతం మంజూరుచేసే రుణాల విషయంలో కూడా మార్జిన్లు పెంచాలని, ఇకపై ఇచ్చేరుణాల విషయంలో రిజర్వు బ్యాంకు ప్రకటించిన సూచన క్రమబద్ధ ప్రకారం మార్జిన్లు నిర్ణయించాలని బ్యాంకులకు సూచించటం జరిగింది ట్రేడ్ పరిస్థితులు, మొత్తం మార్జిన్ 60 శాతానికు మించని విధంగా ఈ నిధి శాతం మార్జిన్ హెచ్చింపు మార్గాన్ని అమలు జరపాలని కోరింది

రిజర్వుబాంకులో లాకు వుంచవలసిన నగదు నిల్వలలో లోటును త్వరితంగా భర్తీ చేయాలని రిజర్వుబాంకు వాణిజ్యబ్యాంకులను కోరింది వాణిజ్యబ్యాంకుల డిమాండ్లకు కాలనిర్ణయ చెల్లింపులకు అవసరమగు మొత్తంలో ఆరు శాతం నగదును రిజర్వు బ్యాంకులో నిల్వ చేయాలని గత సంవత్సరం నవంబరు 15 న రిజర్వుబ్యాంకు కోరింది ప్రస్తుతంరిజర్వ్యాంకులో వాణిజ్య బ్యాంకుల కుంచవలసిన నిల్వలు రు. 81 కోట్లు తక్కువగా వున్నాయి

ఈ మొత్తాన్ని వెంటనే చెల్లించక పోయినట్లయితే రుణాన్ని సృష్టించేందుకు బ్యాంకులకు గల శక్తి తగ్గిపోతుంది

1976 కాలండర్ సంవత్సరంలో రు. 3700 కోట్లకు విస్తరించిన బ్యాంకు డిపాజిట్ల ప్రాతిపదికపై మార్జినల్ లేదా ఇంక్రిమెంటల్ రిజర్వుల దామాషా ద్వారా రుణవిస్తరణను అరికట్టటానికి ప్రయత్నించడం ఇది మొదటిసారి 1960 లో కొంత కాలంపాటు ఈ పద్ధతిని అనుసరించారు అయితే బ్యాంకుల డిమాండ్లు, కాలగర్భయ చెల్లింపులలో కొంతతాత్కాలిక రిజర్వ్యాంకులో నగదుగా నిల్వ వుంచాలన్న విధానాన్ని (ప్రస్తుతం 6 శాతం) అమలు పరుస్తూ పై విధానాన్ని రద్దు కోరారు. అయితే ప్రస్తుతం ఈ రెండు విధానాలు కొనసాగుతాయి.

బ్యాంకుల ఇంక్రిమెంటల్ డిపాజిట్లను 10 శాతాన్ని స్థంభింపజేయడంవల్ల రూ. మన్న 19 వారాలలో బ్యాంకుల డిపాజిట్ విస్తరణ నుండి రు. 70 కోట్లు రిజర్వు బ్యాంకు

తణుకు తాలూకా ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ మహాసభ

పెనుగొండ జనవరి 15

తణుకుతాలూకా రైస్ అండ్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ మహాసభ అధ్యక్షత ఉత్సాహభరిత వాతావరణంలో ఈనెల 2 వ తేదీన ఇక్కడి జరిగింది

మహాసభకు శ్రీ నక్క సింహాద్రి అధ్యక్షత వహించారు. సుధ ఫ్యాక్టరీలు రైసు మిల్లుల నుండి 100 మంది శ్రీ పురుష కార్మికులు పాల్గొన్నారు కార్మికులు ఎదుర్కొంటున్న పలిన సమస్యలైనా, రాజకీయ పరిస్థితులపైనా జిల్లా ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నాయకులు శ్రీ కలిదిండి భీమరాజు, తణుకు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మద్దాల వెంకటరామి పట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ అరిటి కర్ల సోమేశ్వరరావు ప్రసంగించారు,

ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ ఆర్గనైజర్ శ్రీ షేక్ లాల్ సాహెబ్ యూనియన్ కార్యకలాపాలపై, నివేదిక నిచ్చారు. భీమవరం తాలూకా ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఈ హైదర్ మోహియుద్దీన్ సందేశం యిచ్చారు

తర్వాతి గౌరవ అధ్యక్షులుగా శ్రీ కలిదిండి భీమరాజు, అధ్యక్షులుగా శ్రీ ఎక్కిరి సింహాద్రి, ఉపాధ్యక్షులుగా శ్రీ బెజవాడి సూర్యనారాయణ, శ్రీ వి. వెంకటరత్నం, కార్యదర్శిగా శ్రీ షేక్ లాల్ సాహెబ్, సహాయ కార్యదర్శిగా శ్రీ పిడిపర్తి ఇర్రియ్య మరో 35 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

భీమవరంలో అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ

భీమవరం, జనవరి 11

స్వయం ఉపాధి కల్పన పథకం క్రింద రు 1.20 లక్షల వ్యయంతో శ్రీ విశ్వారామకృష్ణ ఎర్రాటు చేసిన "అనంద్ మాచ్ వర్క్స్"కు లఘుపరిశ్రమలమంత్రి శ్రీ నారాయణస్వామి యీనెల 6వతేదీన ప్రారంభోత్సవం చేశారు

ఈ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైనరుణ సహాయాన్ని భీమవరంలోని ఇండియన్ బ్యాంక్ బ్రాంచి అందచేసింది. 0 మందికి ఉపాధి కల్పించే ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు బాధ్యతను చేపట్టిన యం ఏ ఎట్టభద్రులైన శ్రీ శివరామకృష్ణను మంత్రి అభినందించారు రాష్ట్రంలో యిప్పటికే 9 వేల అగ్గిపెట్టెలు సరిపడ మలు పనిచేస్తున్నాయని, అనుమతికై మరో అరువేల దరఖాస్తులు ఎదురు చూస్తున్నాయని యీ సందర్భంగా శ్రీ నారాయణస్వామి చెప్పారు

భీమవరంలో సహకార పారిశ్రామిక వాటికను ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్నదని అయన తెలిపారు వ్యవసాయ పరిశ్రమలతోపాటు లఘు పరిశ్రమలను అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు

పరిశ్రమల శాఖ రీజినల్ డెవలప్‌మెంట్ లైసెన్సర్ శ్రీ సోమయాజులు మాట్లాడుతూ ప్రాజెక్టులు చేపట్టిన వారు మధ్యలో అసంతృప్తి చెంది వదలి వెళ్ళరాదని, వారువాటిని కొనసాగించి ప్రభుత్వ సహాయంతో అభివృద్ధి చెందాలని కోరారు

ఇండియన్ బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు సభ్యులు శ్రీ మాగంటి వీరాస్వామిదాసు మాట్లాడుతూ రాష్ట్రంలో 20 అంశాల కార్యక్రమం క్రింద తమ బ్యాంక్ రు 22 కోట్ల రుణ సహాయం అందచేసినందన్నారు.

శ్రీయుతులు తాడిమళ్ళ జగన్నాధస్వామి పోదూరి జొగిరెడ్డి, కొడుమూరి వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు తహశీల్దార్ శ్రీ యం రాధాకృష్ణ మాజీ శాసన సభ్యులు శ్రీ వాడ వెంకట్రామయ్యలు పాల్గొన్నారు (వి. వి.)

రజక జన సేవాసంఘ రాష్ట్ర మహాసభ

విజయవాడ, జనవరి 15

ఆంధ్రప్రదేశ్ రజక జన సేవాసంఘ కార్యవర్గం యీ నెల 9 న విజయవాడలో సమావేశమై రాష్ట్ర మహాసభను ప్రిబ్రవరి మాసంలో గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా దాగుంటివారి పాలెంలో జరపాలని నిర్ణయించింది

శ్రీ నీలం సాంబమూర్తి అధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడింది మహాసభకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రధానమంత్రి హోదాలో పాల్గొనవలసిందిగా సంఘాధ్యక్షులు శ్రీ ఎం. దుర్గారావు ఒక ప్రకటనలో తెలిపారు

ఒంగోలులో రు 30 వేలతో "లయన్స్ ఆడిటోరియం"

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు జనవరి 15

ప్రకాశంజిల్లా కేంద్రమయిన ఒంగోలులో 30 వేల రూపాయల ఖర్చుతో లయన్స్ ఆడిటోరియం నిర్మించనున్నట్లు స్థానిక మహిళా సమాజ భవనంలో యీనెల 9 న జరిగిన లయన్స్ క్లబ్ సభలో క్లబ్ కార్యదర్శి శ్రీ కె. వి. ప్రసాద్ వెల్లడించారు

సభకు క్లబ్ అధ్యక్షులు శ్రీ బి. వి. రమణయ్య అధ్యక్షత వహించారు క్లబ్ గత సంవత్సరం కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం రు 41 వేలు తమదాలు వసూలు చేసినట్లు క్లబ్ తరపున ఒంగోలులో పోలియో వ్యాధి నివారణ కార్యక్రమం, ఎదుర్కొన్న అత్యవసర బ్లడ్ బ్యాంకును నియమించామని శ్రీ ప్రసాద్ తెలిపారు

సభకు ముఖ్య అతిథిగా హాజరయిన డిస్ట్రిక్టుగవర్నర్ శ్రీ దమ్మ గురురాజారావు లయన్స్ క్లబ్బుల చరిత్ర ఆశయాలు వివరిస్తూ ఒంగోలు క్లబ్‌లో 42 మంది క్లబ్బు సభ్యులుగా వుండి పట్టణంలోను చుట్టుపక్కల ప్రాంతాలలోను చేస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలను అభినందించారు

ముందుగా అయన క్లబ్ సమావేశాలకు పూర్తిగా హాజరయిన సభ్యులకు అధికంగా సేవా కార్యక్రమంలో పాల్గొన్నవారికి బహుమతులిచ్చారు డిప్యూటీ గవర్నరు శ్రీ జె. వి. రామప్రసాద్ నూతన సభ్యులు 6 గురిచే ప్రమాణ స్వీకారం చేయించారు డిస్ట్రిక్టు గవర్నరుకు, డిప్యూటీ గవర్నరుకు క్లబ్ అధ్యక్షులు శ్రీ బి. వి. రమణయ్య బహుమతులందజేశారు

ఇంకా జోనల్ చైర్మన్ శ్రీ వెంకటేశ్వరరావు శ్రీ వేమూరి అంజనేయులు, రామచంద్రరావు తదితరులు కూడా మాట్లాడారు. క్లబ్ కార్యదర్శి శ్రీ కె. వి. ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

డా॥ ధర్మతేజరాకసందర్భంగా ఒంగోలులోసభ

ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు డా॥ ధర్మతేజ పద్మశ్రీ సందర్భంగా యీ నెల 8 న జాగర్లమూడి అహ్వాన సంఘం ఆధ్వర్యాన ఒంగోలులో సభ జరిగింది.

రామకృష్ణ ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. నరసింహారావు సభ ఉద్దేశాన్ని వివరించి, అతిథులను వేదికపైకి ఆహ్వానించారు

డెవలప్‌మెంటు కౌన్సిల్ ఉపాధ్యక్షులు ప్రముఖ డాక్టరు శ్రీ సుంకు బలరాం సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ ధర్మతేజను సభకు పరిచయం చేశారు

మున్సిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ శ్రీ జాజా చిన కన్నయ్య శ్రీ ఎమిడి కోటయ్య, శ్రీ తాటిపర్తి సుబ్బారెడ్డి మాట్లాడారు.

డా॥ ధర్మతేజ ప్రసంగిస్తూ పొగాకు వ్యాపారం స్టేట్ కార్పొరేషన్ ద్వారా జరుగుతుందని అందర్లూ ఆశించారని, కాని కార్పొరేషన్ రాజకీయాల ముసుగులో వుందని, తుపానువల్ల నష్టపడినందు తాంగానికి వాణిజ్యపన్ను రద్దుకై కృషి చేయగలమని అన్నారు.

ఇంకా కౌన్సిల్ కార్యదర్శి శ్రీ పి. ఎల్. ఎన్ మూర్తి, శ్రీ కె. సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు.

సహకారబ్యాంకు మహాసభ

ఒంగోలు కో. ఆపరేటివ్ బ్యాంకు మహాజన సభ యీనెల 9 వ తేదీన బ్యాంకు అధ్యక్షులు శ్రీ మహమ్మదీఖాం సాహెబ్ అధ్యక్షతన జరిగింది

బ్యాంక్ కార్యదర్శి శ్రీ పి. గోపాలశాస్త్రి యిటీవల బ్యాంకు నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలు, 1977-78 బడ్జెటిను ప్రవేశపెట్టారు

సభ్యులు అడిగిన మరో ప

లఘుపరిశ్రమలకు బ్యాంకుల సహాయానికి విజ్ఞప్తి: సంప్రదింపుల కమిటీ సమావేశంలో

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జనవరి 13

లఘుపరిశ్రమల మంత్రిత్వశాఖకు అనుబంధంగా ఏర్పడిన సంప్రదింపుల కమిటీ గత మంగళవారం ఇక్కడి తెల్లాపూర్ భవన్‌లో లఘు పరిశ్రమల మంత్రి శ్రీ వి. నారాయణస్వామి అధ్యక్షతన సమావేశమైంది

ఈ కమిటీ రాష్ట్రంలో లఘుపరిశ్రమల అభివృద్ధిపై కూలంకషంగా చర్చించింది. ప్రారంభంలో, జాతీయం చేయబడిన బ్యాంకులు యితర షెడ్యూల్ బ్యాంకులు పెద్దయెత్తున లఘుపరిశ్రమల యూనిట్లకు సహాయం చేయడానికి ముందుకు రావాలన్న అభిప్రాయాన్ని సభ్యులు వ్యక్తం చేశారు

ఈ బ్యాంకులు విధిస్తున్న అధిక వడ్డీ రేటువల్ల కూడా వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వడ్డీరేటును తగ్గించేట్లు బ్యాంకర్లను ఒప్పించడానికి కృషి చేయవలసిందిగా వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

నిర్వహణ పెట్టుబడి రూపంలో బ్యాంకు సహాయం సంతృప్తికరంగా లేనందున అనేక యూనిట్లు సరిగా పనిచేయడంలేదన్న విషయం కమిటీ కృష్టికి తేబడింది.

అన్నిరకాల పాలకు సంబంధించి శాశ్వత పరిష్కారాన్ని కనుగొనేనిమిత్తం బ్యాంకర్ల సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేస్తానని మంత్రి శ్రీ నారాయణస్వామి సభ్యులకు హామీ యిచ్చారు

లఘుపరిశ్రమల యూనిట్లు ఉత్పత్తులను కొనుగోలు చేయవలసందిగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లకు విజ్ఞప్తి చేయడం జరుగుతుందని ఆయన హామీ యిచ్చారు

రాష్ట్రంలో విద్యుదుత్పత్తి మెరుగుపడినప్పుడు మాత్రమే విద్యుత్‌పై టారిఫ్‌ను తగ్గించే సమస్యను పరిశీలించడం జరుగుతుందని ఆయన అన్నారు

కేంద్ర సబ్సిడీ మంజూరు చేసేందుకు వెనుకబడిన ప్రాంతాలకు మరిన్ని ప్రాంతాలను చేర్చవలసిందిగా కేంద్రాన్ని కోరడం జరుగుతుందని ఆయన తెలిపారు.

విజయనగరంలో 51 మందికి రు.24వేల రుణం

మంత్రి శ్రీ భాట్టంచే అందజేత

విజయనగరం, జనవరి 15

విజయనగరంలో 51 మంది బిహీనవర్గాల ప్రజలకు రు 24 వేల అప్పులను మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి అందచేశారు.

మున్సిపల్ ఆఫీసు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీ అనిఫ్ పాషా అధ్యక్షత వహించారు.

స్థానిక శాసనసభ్యులు శ్రీ అప్పన్న దొర "సొసైటీ పర్ సోషల్ చేంజ్" సంస్థ మహిళా విభాగం కన్వీనరు శ్రీమతి సీతా శర్మగారు చేస్తున్న కృషిని వివరించారు ఈ సంస్థ వర్తమాన వివాహాలను, సహపంక్తి భోజనాలను నిర్వహిస్తున్నదని అన్నారు

కన్వీనరు శ్రీమతి సీతా శర్మ పేద ప్రజల సమస్యలను వివరించారు.

మున్సిపల్ కమిషనరు శ్రీ బి పెదకాపు ఈ సంస్థ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి వందన సమర్పణ చేశారు.

వృద్ధ న్యాయవాదులకు సన్మానం

విశాఖ జిల్లాలోని వయోవృద్ధులు అయిన న్యాయవాదులను 16 వ విశాఖ జిల్లా బార్ అసోసియేషన్ వార్షిక మహాసభలో సన్మానంచేసి సత్కరించారు

శ్రీ సుబ్బల పార్థసారథి [82 సంవత్సరములు విజయనగరం] గారిని శ్రీ కె. వి. శాస్త్రిగారిని, శ్రీ మద్ది పట్టాభిరామిరెడ్డి [81 సంవత్సరములు, విశాఖపట్నం] గారిని శ్రీ కందర్ప రామేశం [82 సంవత్సరములు, చోడవరం] గారిని, శ్రీ డి అర్. దీక్షితులు (75 సం॥ సర్వీసుపట్నం) గారిని, పూలమాలతో సత్కరించి శాలువలను, చేతి కర్రలను అందచేశారు.

77 జనవరి నుండి 9 వరకు జరిగిన విశాఖజిల్లా 16 వ, వార్షికోత్సవాల ఆఖరు రోజున పైన చేర్కొనబడిన వారిని పూలమాలతో అభినందించారు

ముస్లింల సమావేశంలో మంత్రి శ్రీ అనిఫ్ పాషా ప్రసంగం

ఉర్దూ ముస్లింల భాషకాదు ఇది కలగూర గంపలాంటిది దీన్ని అభివృద్ధి చేయాలని మంత్రి శ్రీ అనిఫ్‌పాషా పిజయనగరంలో జరిగిన ముస్లింల సమావేశంలో అన్నారు

సభకు స్థానిక శాసన సభ్యులు శ్రీ అప్పన్నదొర అధ్యక్షత వహించారు

సమాజంలో అల్ప సంఖ్యాకులైన ముస్లింల సమస్యలు యోగ్య ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధాసక్తులను వివరించారు మంత్రి శ్రీభాట్టం శ్రీరామమూర్తి

శ్రీ యస్ కె జగన్నాథరావు వందన సమర్పణతో సభ ముగిసింది

శ్రీ మహమ్మద్ బాషా స్వాగతం చెప్పారు. శ్రీ మియాజానీ స్థానిక ముస్లింల

రెడ్‌గార్డ్ దాడి నుండి చెనను కాపాడిన చౌ

టోక్యో, జనవరి 13

సాంస్కృతిక విప్లవ కాలంలో విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీపై దాడి జరిపేందుకు తోసుకొస్తున్న రెడ్‌గార్డు మూకలను ప్రధాని చౌ-ఎన్-లై ఎదుర్కొని చెన్‌ను రక్షించారని అధికార వార్తాసంస్థ సిన్హువా వెల్లడించింది

మరోసారి నాయకుల సమావేశం జరుగుతున్న భవనాన్ని రెడ్‌గార్డు గుంపులు చుట్టుముటినపుడు కూడా విదేశాంగ మంత్రి చౌ ఎన్ లై రక్షించారని విన్న ఆ వార్తా సంస్థ తెలిపింది చివరికి మావో వ్యక్తిగతంగా టోక్యం చేసుకోగా చెన్ రక్షింపబడ్డాడని పేర్కొంది.

ఆ నాడు చియాంగ్‌చింగ్, చెన్ పోటా, లిన్‌పియావోల నాయకత్వాన సాంస్కృతిక విప్లవం దేశమంతటా రెడ్‌గార్డుల హింసాకాండగా విస్తరించిందని సిన్హువా విమర్శించింది. "వారెవరో దాడులు జరపాలని, ఆత్మరక్షణకు ఎలాంటి ఆయుధమైనా వాడవచ్చునే తర్కాన్ని వారు ఆరోపణల్లో చేసే వారని పేర్కొంది

గౌరవప్రొఫెసర్ హోదాలు

వెంకటేశ్వర యూనివర్శిటీ సిండికేట్ నిర్ణయం

తిరుపతి జనవరి 15

కొన్ని గౌరవ ప్రొఫెసర్ హోదాలు యివ్వాలని వెంకటేశ్వర యూనివర్శిటీ సిండికేట్ నిర్ణయించింది.

శ్రీయుతులు డాక్టర్ కరణ్‌సింగ్ (కేంద్ర మంత్రి) ఏ వి. నరసింహారావు (మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఎస్ గోపాల్ (జవహర్‌లాల్‌నెహ్రూ యూనివర్శిటీ) బి. రామచంద్రరావు, వైస్-చైర్మన్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్) డాక్టర్ సి ఆర్. రావు (ఇండియన్ స్టాటిస్టిక్స్ ఇనిస్టిట్యూట్స్) లకు ఈ హోదా యివ్వటానికి నిశ్చయించింది

రిటైర్డు బి. డి. ఓ. సుబ్బారాయుడు మృతి

అనంతపురం, జనవరి 15

రిటైర్డు బి డి ఓ. శ్రీ యం సుబ్బారాయుడు ఈనెల 8 న యిక్కడ గుండెపోటుతో మరణించారు.

ఆయన వయస్సు 58 భార్య నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు.

శ్రీ సుబ్బారాయుడు ధర్మవరం తాలూకా, మషికవిలో హరిజన కుటుంబంలో జన్మించి రెవిన్యూ శాఖలో గుమాస్తాగా చేరి బి.డి ఒగా ప్రమోట్ అయి మూడేళ్ళ క్రింద రిటైరయ్యారు కీ॥ శే॥ డా మోదరం సంజీవయ్యకు ఆప్తులు.

ఇబ్బందులను వివరించారు

లోవ జగన్నాథపురం రిజర్వాయరు నిర్మాణానికై రైతాంగం విజ్ఞప్తి

రైతు కూలీ సమైక్యతయే దేశాభివృద్ధికి మూలం పార్లమెంటరీ వ్యవస్థాన్యాయ వ్యవస్థలనే రైతుకూలీ శ్రేయస్సు యిమిడి వుంది, పరస్పర అవగాహన, సహకారం పైనే రైతు కూలీల శ్రేయస్సు ఆధారపడి వుందంటూ యివటకు సమీపానగల కుమిలిలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల, వ్యవసాయ కూలీసభలో మంత్రి శ్రీ భట్టం మాట్లాడుతూ అన్నారు.

కుమిలి ప్రాంతీయ గ్రామాల రైతులు లోవ జగన్నాథపురం రిజర్వాయరు నిర్మాణానికై ప్రభుత్వం వెంటనే తగు చర్యలు కైకొనవలసిన ఆవశ్యకతను వివరించుతూ, శాశ్వత పిటి వసతిని కల్పించవలసిందిగా కోరుతూ మంత్రి రైతులు - కూలీలు వినతి పత్రం సమర్పించారు.

శ్రీ సూర్యనారాయణ అధ్యక్షతన రిజర్వాయర్ నిర్మాణ కార్యాచరణ కమిటి ఏర్పడింది

రోటరీ ఎన్నికలు

విజయనగరం రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శి కోశాధికారుల ఎన్నికలకు శ్రీ జి ఎస్ పి రాజు, శ్రీ అర్. కె జగన్, శ్రీ కె. రంగారావు ఎన్నికయ్యారు.

రాజకీయ ప్రచార ఉద్యమం కొనసాగింపు: నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయం

నెల్లూరు, జనవరి 15

భారత కమ్యూనిస్టుపార్టీ యిచ్చిన పిలుపుపై రాజకీయ ప్రచార ఉద్యమాన్ని కొనసాగించాలని నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం నిర్ణయించింది.

శ్రీపట్నం వేదాచలం అధ్యక్షతన జరిగిన సమావేశం అన్ని తాలూకాలోనూ 80 బహిరంగ సభలు నిర్వహించి, రాజకీయ ప్రచారాన్ని సాగించాలని నిర్ణయం తీసుకున్నది.

సమావేశ ప్రారంభంలో ఇటీవల మరణించిన అత్మకూరు తాలూకా వీర్లగుడిపాడు శాఖ కార్యదర్శి శ్రీ జొన్నలగడ్డ రోశయ్య, శ్రీ కె కోటయ్య శ్రీ విశ్వాస్వామి, శ్రీ నారాయణరావు శ్రీ నరసింహమూర్తి, శ్రీ పరమేశ్వరరావులకు జోహార్లర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు ఇటీవల తుఫాన్‌లో మృతి చెందిన వారి కుటుంబాలకు సమావేశం సానుభూతి తెలియ చేసింది

జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ పరుచూరి రామకోటయ్య జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను వివరించారు

1977 జనవరి ఆఖరులోగా పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమాన్ని పూర్తి చేసి మూడు వేలకు పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. రు 70 వేల పార్టీ నిధిని సేకరించాలని సమావేశం నిర్ణయించింది

ప్రజా సంఘాల సభ్యత్వ చేర్పింపు లక్ష్యాలను పూర్తి చేయాలి ఈ సందర్భంగానే పార్టీ ఎత్రికల చందాలను పెంచడం జరుగుతుంది

వంపుపెట్లు ఉపయోగించే రైతులు తెపాసిటర్లు పెట్టుకోవాలని ప్రస్తుత గడువు రోజులలో విద్యుత్ శాఖ అధికారులు వత్తిడి చేయడం పట్ల విచారాన్ని వ్యక్తంచేస్తూ ప్రభుత్వమే కెపాసిటర్లు బిగించి బాయిదాల ఎద్దతిపై డబ్బు వసూలు చేసుకోవాలని సమావేశం సూచించింది. తుఫాన్ వల్ల రైతాంగం నష్టపడినందున నవంబర్, డిసెంబర్ కరెంటు బిల్లులు చెల్లింపు గడువును కూడా పొడిగించాలని కోరింది.

ప్రభుత్వం యిచ్చే తక్కువ రుణాలను కౌలుదార్లకు కూడా యివ్వాలని, బకింగ్‌హాం కాలువను మరమ్మతు చేయాలని కోరుతూ సమావేశం తీర్మానాలు ఆమోదించింది.

అత్మకూరు, అనుమసముద్రం, చిరమన ఫీడ్స్‌లకు ఎక్కువ ఉపయోగపడే రీతిలో సోమశిల ప్రాజెక్టు ఉత్తర కాలువ నిర్మాణం చేపట్టాలని సమావేశం కోరింది

అత్మకూరు తాలూకా రైతాంగానికే యీ కాలువ ఎక్కువ ఉపయోగపడేటట్లు చూడాలని, అందుకల్లు యీ విషయంలో తొందరపాటు నిర్ణయాలను చేయరాదని ప్రభుత్వానికి సమావేశం విజ్ఞప్తి చేసింది

మిగులు భూమి అచూకీ తెలిపితే బహుమతి

పాట్నా, జనవరి 15

భూగరిష్టపరిమితిచట్టం కింద మిగులు భూమి కలిగివున్నవారి అచూకీ తెలిపినవారికి బీహార్ ప్రభుత్వం రు. 500 బహుమానం ప్రకటించింది.

వచ్చే మార్చి ముగిసేనాటికి 3 16 లక్షల మిగులు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోదలచిందని రెవిన్యూమంత్రి శ్రీ రామ్ జైపాల్‌సింగ్ యాదవ్ నేడు యిక్కడ ఎత్రికల వారితో అన్నారు. రెండు లక్షల ఎకరాలను భూమిలేనివారికి పంచడం జరుగుతుందన్నారు

గత డిసెంబరు చివరినాటికి ప్రభుత్వం 2 11 లక్షల ఎకరాల మిగులుభూమి స్వాధీనం చేసుకున్నదనీ యిందులో లక్ష ఎకరాలు భూస్వాములు సత్వందంగా అప్పగించారని ఆయన అన్నారు.

డిసెంబరు నాటికి 99 వేల ఎకరాలను భూమిలేని 10॥ వేల మందికి పంచామన్నారు

శాసన సభ్యులకు నోటీసులు

మిగులు భూమిని అప్పగించని పటువంటి పలువురు శాసనసభ్యులకు నోటీసులు యిచ్చామని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ మిశ్రా 8॥ ఎకరాల భూమిని, సహకార శాఖామంత్రి శ్రీ మొహమ్మద్ హుసేన్ ఆజాద్ 340 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించారని శ్రీ యాదవ్ వెల్లడించారు.

బీహార్‌లో భూమిలేని పేదలు దాదాపు 78 లక్షల మంది వున్నారనీ, వీరందరికి భూమి యివ్వటం సాధ్యంకాదనీ కనీసం వీరందరికీ యింటి స్థలం దాని చుట్టు కొంత భూస్థలం యివ్వబడుతుందన్నారు.

పశ్చిమాసియాకు కార్టర్ చిట్కా

వాషింగ్టన్ జనవరి 13

"పశ్చిమాసియాలో నాటకీయమైన మెరుగుదలకు చక్కని అవకాశం" కనిపిస్తున్నదని అమెరికా అధ్యక్షుడు కొనున్న కార్టర్ అన్నారు

పార్లమెంటు సభ్యులతో విదేశాంగ విధానంపై 9 గంటల చర్చల మధ్యలో విన్న అయన పత్రికల వారితో మాట్లాడారు. తన పాలన మొదటి వారాల్లోనే వివిధ ఉద్రిక్తత కేంద్రాలకు దూతలను పంపిస్తానన్నారు

విదేశాల నాయకులను అమెరికాకొనే కలుసుకునే కార్యక్రమాలు ఉన్నాయన్నారు గానీ వివరించలేదు.

నూగూరు తా॥కాలో బహిరంగ సభలు

భద్రాచలం, జనవరి 15

ఖమ్మంజిల్లా నూగూరు తాలూకా చర గ్రామంలో యోజమంచిలి ప్రసాదరావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు పువ్వాడ నాగేశ్వరావు ప్రస్తుత దేశరాజకీయాలు ప్రసంగించారు

శాసనసభ సభ్యులు యం. డి. రజబ్‌అలీ మాటాడుతూ కమ్యూనిస్టుపార్టీపై వ్యతిరేక ప్రచారాన్ని కొన్ని మితవాద శక్తులు రెచ్చగొడుతున్నాయని ఇబువంటి శక్తులకు కమ్యూనిస్టుపార్టీ బెదరదని హెచ్చరించారు

ఖమ్మంజిల్లా వ్యవసాయక కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ బి. భూపతిరావు మాట్లాడుతూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం దేశంలో ప్రవేశపెట్టి ఇంతకాలమైనా సరిగా అమలు జరగుట లేదన్నారు.

ఈ సభకు డివిజన్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఏబూరి శ్రీనివాసరావు సహాయ కార్యదర్శి కాటా రాధాకృష్ణ భద్రాచలం టౌన్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి పి వెంకట కృష్ణారావు, చర ఏరియా నాయకులు శ్రీ పి హెచ్. తిరుపతి హాజరయినారు,

వాజేడుగ్రామంలో బహిరంగసభ

నూగూరు తాలూకా వాజేడుగ్రామంలో గత 7 వ తేదీన శ్రీ దాట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శాసనసభ్యులు శ్రీ రజబ్ అలీ మాట్లాడుతూ ప్రస్తుత దేశ రాజకీయ వాతావరణం గుర్తింది, సంజయ్‌గాంధి బహు సూత్రాలకు కమ్యూనిస్టుపార్టీ బహు సూత్రాలకు గల తేడాను వివరించారు

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి పువ్వాడ నాగేశ్వర్రావు మాట్లాడుతూ ఎటువంటి పరిస్థితిలోనైనా పేదప్రజల రక్షణయేకమ్యూనిస్టుపార్టీ లక్ష్యమని చెప్పారు. ఖమ్మంజిల్లా వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ బి. భూపతిరావు 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు తీరును వివరించారు.

భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఏబూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇండ్లస్థలాలకు ఎటాలు యివ్వాలని, భూసంస్కరణ సక్రమైన పద్ధతులలో అమలు జరపాలని, వాజేడు ఏరియాలో పెట్టివాకిడిని రద్దుచేయాలని, ఆ ఏరియాలో పెట్టిచేస్తున్న ప్రజల స్థితిగతులను ప్రభుత్వం వెంటనే గమనించి వారికి తగు రక్షణ తప్పనిసరిగా కల్పిస్తుంచాలని కోరారు.

డివిజన్ రైతుసంఘం నాయకులు శ్రీ యం. జయరామరెడ్డి రైతుల హక్కులపై ప్రసంగించారు.

భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టుపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ కాటా రాధాకృష్ణ టౌన్ సహాయకార్యదర్శి శ్రీపి.వెంకటకృష్ణంరాజు, వెంకటాపురం ఏరియా నాయకులు శ్రీ కె. అర్ కోటేశ్వరరావు హాజరైనారు.

సభానంతరం బుర్రకథ కార్యక్రమం జరిగింది.

500 ఆపరేషన్లు

కందుకూరు, జనవరి 15

నెల్లూరుజిల్లా పి యం పి. అసోసియేషన్ గత నవంబర్, డిసెంబర్‌లలో 500 కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేశారు. ఉపాసు దాదికుటులకు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె వెంకటేశ్వరరావు గత ఆదివారం రు 500 డాబ్బును కావలి కాంపో కలెక్టర్‌కు అందచేశారు.

పేదలకు రుణాలు

శ్రీ శేషావతారం విజ్ఞప్తి

నర్సాపురం, జనవరి 15

పేదల క్రయశక్తిపై పూర్తి నమ్మకం వుంచుకొని రుణాలను మంజూరు చేయుటకు బ్యాంకులు పూనుకోవాలని తద్వారా వృత్తులను, సంపదను అభివృద్ధి చేయడానికి దోహదం చేయాలని నర్సాపురం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకువద్ద జరిగిన సభలో గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి శ్రీ వరకాల శేషావతారం అన్నారు

సెంట్రల్ బ్యాంకుద్వారా 31 రిక్షాలను పంపిణీ చేయు సందర్భమున 10 వ తేదీన జరిగిన బహిరంగసభకు నర్సాపురం సబ్‌కలెక్టరు శ్రీ పి. రమాకాంతరెడ్డి అధ్యక్షత వహించారు

మంత్రి ఇంకా ఇలా అన్నారు అప్పు కావలిసినవారు రు 50 వేలు కడితే రు 1 50 లక్షలు అప్పు ఇస్తాం అనే షరతులు వలన అసలు పని జరగడం లేదు ఇనిషియల్ డిపాజిట్టు కావాలంటే హోషర్ వెల్‌ఫేర్ పండ్సునుండి చెల్లించే పద్ధతి ఏర్పాటు చేయాలి లేకపోతే అప్పుద్వారా కొనే సరుకునే హామీగా దిశలు పట్టుకునే పద్ధతి ఏర్పాటు చేయాలి. రుణపరిమితన అర్హతనిస్తు వచ్చిన యీ తరుణంలోబాజేశ్వ్య బ్యాంకులు క్రమజీవులపై నమ్మకంతో తమ వ్యాపారాల్ని చేయాల్సిన అవశ్యకత ఏర్పడిందని వివరించారు

ఇంకా శ్రీయుతులు కామన సత్యనారాయణ, బాగంటి సత్యనారాయణ, కో అపరేటివ్ ఆఫీసర్ శ్రీ డి కె ప్రసాదరావు, జక్కంచెట్టి వెంకటేశ్వరరావులు బ్యాంకులకు చెల్లించవలసిన మొత్తాలను సకాలంలో చెల్లించుటద్వారా యితరులకు ఇతోధికంగా రుణ సదుపాయం కలిగించుటకు తోడ్పడాలన్నారు.

రిక్షా కార్మికుల తరపున శ్రీ బత్తుల నర్సింహారావు కూడా మాట్లాడారు

కొలుపు బ్యాంకు మేనేజర్ శ్రీ వి వి. జి ప్రసాద్ శర్మ స్వాగత వచనం పలికారు శ్రీ పోలిశెట్టి శేషావతారం రైతులు ఇబ్బందులు దృష్ట్యా బ్యాంకు రుణాలను సంవత్సరంపాటు వాయిదా వేయాలన్నారు శ్రీ పి. సంజీవరావు వందన సమర్పణ చేశారు.

మృత్యుంజయనగర్ ఇళ్ళకు పట్టాల పంపిణీ

నర్సాపురం మృత్యుంజయ నగర్‌లోని ఇళ్ళకు మంత్రి శ్రీ వరకాల శేషావతారం జనవరి 10 వ తేదీన మున్సిపల్ ట్రాన్సిలర్స్ బంగ్లాలో పట్టాలను పంపిణీ చేశారు. నర్సాపురం సబ్‌కలెక్టర్ శ్రీ పి. రమాకాంతరెడ్డి కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు జిల్లా పరిషత్ కిచెందిన ఈస్థలంలో 1972లో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన నిరుపేదలు ఈ ఇళ్ళను వేసుకొని వుంటున్నారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, అమర వీరుడు శ్రీ ప్రేమేష్ మృత్యుంజయునిపేరు పెట్టబడింది చిరకాలంగా పట్టాలకై చేసిన కృషి ఈ నాటికి ఫలించినందుకు పిలుపునిస్తూ వారిందారు ఈ నగర్‌లోని మరి కొన్ని ఇళ్ళకు ఇంకా పట్టాలు ఇవ్వవలసి వుంది. [పి. వి]

కరీంనగర్‌లో 20 వేల రైతు సంఘ సభ్యత్వం

కరీంనగర్ జనవరి 15

కరీంనగర్ జిల్లాలో యిప్పటి వరకు 6 వేల రైతు సంఘ సభ్యత్వాన్ని చేర్పించటం జరిగింది

ఈ నెల 5 వ తేదీన శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా రైతు సంఘ కార్యవర్గ సమావేశంలో ఈ విషయం తెలియ చేయబడింది పిరిల్లి కరీంనగర్, హుజూరాబాద్, పెద్దపల్లి, మెట్టుపల్లి, పెద్దపల్లి తాలూకాలో యీ సభ్యత్వం చేర్పించటం జరిగింది.

పిబ్రవరి 5_11 తేదీలలో తాలూకా రైతు మహాసభలు నిర్వహించాలని కార్యవర్గం నిర్ణయించింది

పంటలపై పన్నులు యీ సంవత్సరానికి ప్రభుత్వం రద్దుచేయడంవల్ల సమావేశం హర్షం ప్రకటించింది.

భూమి శిస్తు పరూళ్ళలో జరుగుతున్న అవకతవకలు నిరోధించేందుకుగాను ప్రతి గ్రామంలో గ్రామాధికార్లు డిమాండ్ నోటీసులు ప్రకటించాలని, ప్యాసి బుక్కులపై రశీదు యివ్వాలని సమావేశం సూచించింది ఈ చర్యలు అమలుకు రైతు సంఘ కార్యకర్తలు కృషి చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

సందిగామ తాలూకాలో 4,350 వ్యవసాయ కార్మిక సభ్యత్వం

సందిగామ జనవరి 15

సందిగామ తాలూకా నవాబుపేటలో 200 మంది వ్యవసాయ కార్మికులు వ్యవసాయ కార్మిక సంఘానికి రు. 116 విరాళాన్ని యిచ్చారు

వీరందరు వ్యవసాయ కార్మిక సంఘంలో సభ్యులుగా చేరారు

తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ సూర్యదేవర వాగేశ్వరరావు వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ ఏరోబులు జిల్లా తాలూకాలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన మొత్తం 4350 మందిని వ్యవసాయ కార్మిక సంఘంలో సభ్యులుగా చేర్పించారు

సభ్యత్వ చేర్పింపు కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు సహకరించారు

వివిధ గ్రామాలలో సభ్యత్వ చేర్పించి యిలా వున్నది పేరకలపాడు 400, నవాబుపేట 200, విజయవాడు 200, చట్టన్నపేట 100, అలూరు 100, చెన్నారావుపాలెం 200 నరసింహారావుపాలెం 100, గోకరాజుపల్లి 100 జమ్మవరం 100 జగన్నాథపురం 100, అమరవరం 200 రంగాపురం 100 చౌటపల్లి 200, దాదవరం 100, జుజ్జూరు 600, చేములపల్లి 100, కమ్మవారిపాలెం 200, రామవాపురం 100, దుద్దివరం 200, మాగల్లు 100, కొడిదేలు 100, కొండ్రపాడు 100, రేపూడి 100, ముండ్రపాడు 200, దంతాపురం 100, చెన్నుకొమ్ము పాలెం 200.

చిల్లకల్లులో ప్రాథమిక ఉపాధ్యాయ ఫెడరేషన్

చిల్లకలు జనవరి 11

కృష్ణాజిల్లా చిల్లకల్లు ఎమితిలో ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసుకొన్నారు

ఈనెల 9 వ తేదీన జగ్గయ్యపేట సమితికి పని చేస్తున్న ఉపాధ్యాయులు శ్రీ డి సత్యనారాయణరాజు [శ్రీరామపురం పాఠశాలటీచర్] అధ్యక్షతన సమావేశమై ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసుకొన్నారు

జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ సంజీవరావు జిల్లా టీచర్స్ గిల్డు కార్యదర్శి శ్రీ కె గోపాలరావు, జగ్గయ్యపేట తాలూకా గిల్డు కార్యదర్శి శ్రీ బి శంకరరావులు వివిధ ఉపాధ్యాయ సమస్యలపై ప్రసంగిస్తూ వాటి పరిష్కారానికి బలమయిన సంఘాన్ని నిర్మించుకొనవలసిన అవశ్యకతను వివరించారు

సమితిలో ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు వి ప్రకాశరావు కన్వీనరుగా శ్రీ యు. సూర్యారెడ్డి, శ్రీ హెచ్ సుబ్బారావు శ్రీ జెర్ ఆనందరావు శ్రీ సామ్యూల్ లతో అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేశారు.

ప్రతీపశక్తుల పథకాలను ప్రతిఘటించండి

6 వేల మంది హాజరైన శ్రీరంగిరి సభలో శ్రీ గిరిప్రసాద్ పిలుపు

శ్రీరంగిరి, జనవరి 15

"జాతీయ జీవన ప్రవాహంలో పెనవేసుకున్న కమ్యూనిస్టుపార్టీని ప్రజల నుండి వేరు చేసేందుకు ప్రతీపశక్తులు వేస్తున్న ఎత్తకాలను ప్రతిఘటించాలి" ఎ ఎదేళ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ నల్లమల గిరిప్రసాద్ పిలుపిచ్చారు.

మంగళగిల్లా, మొహబూబాద్ తాలూకా శ్రీరంగిరిలో ఈ నెల 3 న జరిగిన సభ నుద్దేశించి ఆయన ప్రసంగించారు.

సభకు ఆరువేల మంది హాజరయ్యారు. అంతకు ముందు గ్రామ వీధులగుండా రెండువేల మంది ప్రజానీకం ఎర్ర జెండాతో ప్రదర్శన జరిపారు.

తాలూకాలో అన్నిచోట్లనుండి యువకులు, విద్యార్థులు సైకిల్‌స్వారీలు జరుపుతూ ప్రదర్శనలో వచ్చి కలిశారు సైకిల్‌స్వారీలకు శ్రీయుతులు మోహనరావు, ఎ రాజేశ్వరరావు, ఎస్ డి. మస్తాన్, యోగి నాయకత్వం వహించారు.

బహిరంగసభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎర్. వెంకటరామయ్య, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ఎం. వెంకటమల్లు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ తమ్మెర వెంకటరామ నరసయ్య, జిల్లా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వి. చౌహాన్, శ్రీ పిల్లళ్ళ వెంకట రామయ్య ప్రసంగించారు

తాలూకా పార్టీ కార్యదర్శి అధ్యక్షోపన్యాసంతో సభ ముగిసింది. మొదట తాలూకా పార్టీ సహాయ కార్యదర్శి పక్షలను వేదికపైన ఆహ్వానించారు,

శ్రీ గిరిప్రసాద్ ప్రసంగిస్తూ 20 అంశాల కార్యక్రమం అమలును దెబ్బతీసి, కమ్యూనిస్టు వ్యతిరేకోన్మాదం రెచ్చగొట్టేందుకు ప్రతీప శక్తులు యత్నాలపట్ల హెచ్చరించారు ఆర్థిక కార్యక్రమం అమలు, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ విస్తరణ, రైతులకు గిట్టుబాటు ధరలు తిదితర కోర్కెల సాధనకు ప్రజానీకం పెద్ద యెత్తున కదిలి రావాలని కోరారు కమ్యూనిస్టుపార్టీని కంటి పాపలా కాపాడుకోవాలని చెప్పారు.

జనరల్ బాడీ

అంతకు ముందు ఉదయం 821 మంది పార్టీ సభ్యులు హాజరైన జనరల్ బాడీలో శ్రీ గిరిప్రసాద్ ప్రసంగించారు.

శ్రీయుతులు సింగు నరసయ్య, ఎ. గంగాధర్, శ్రీమతి సావిత్రమ్మ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. శ్రీయుతులు ఎర్. వెంకటరామయ్య, యం. వెంకటరామయ్య, తమ్మెర వెంకటరామ నరసయ్య, యం. వి చౌహాన్, బండ్యాల స్వామిరెడ్డి ప్రసంగించారు.

ఊకల్లులో 5వేల మందితో సభ

వరంగల్ తాలూకా వర్ధన్నపేట బ్లాక్ ఊకల్లు గ్రామంలో గతనెల 28న 5 వేల మందితో బహిరంగసభ జరిగింది.

అంతకుముందు వెయ్యిమంది ప్రజలు ఎర్రజెండాలు చేబూని వినాదాలిస్తూ మేళతాళాలతో ప్రదర్శన జరిపారు. వీధులన్నీ ఎర్రతోరణాలతో అలంకరించారు

సభలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎన్. మోహన్‌రావు, జిల్లా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీబద్దూచౌహాన్ బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. డి. మెహబూబ్ బ్లాక్ రైతుసంఘ నాయకులు శ్రీ గాండ్లమల్లయ్య, కార్యదర్శి శ్రీ బి

సమాచార రంగంలో నూతన అంతర్జాతీయ వ్యవస్థ ఆవశ్యకత

ఐక్యవార్తాసంస్థ సమన్వయ కమిటీ పునరుద్ఘాటన

కైరో, జనవరి 15

సమాచార రంగంలో నూతన అంతర్జాతీయ వ్యవస్థ నెలకొల్పాలని అలీన దేశాల ఐక్య వార్తా సంస్థ సమన్వయ కమిటీ పునరుద్ఘాటించింది.

ఈ రంగంలో బలసమాన నిర్మాణాన లక్ష్యాలను పేర్కొంది

నిన్న యిక్కడ కమిటీ మూడు రోజుల సమావేశం ముగింపు సందర్భంగా ఒక ప్రకటన విడుదలచేసింది.

1976 లో సమాచార రంగంలో అలీన దేశాల మధ్య ప్రత్యేకించి, ఐక్యవార్తా సంస్థ ఏర్పాటు చేసి 14 దేశాలతో సమన్వయ కమిటీని నెలకొల్పిన అనంతరం అలీన వార్తా సంస్థల మధ్య సహకారం విషయంలో సాధించిన సత్వర విజయాలవల్ల ఈ ప్రకటన సంతృప్తి వ్యక్తం చేసింది.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాలనుండి 40 కి పైగా అలీన వార్తాసంస్థలు యిప్పటికే వార్తలు చురుకుగా మార్పిడి చేసుకుంటున్నాయి. ఫలితంగా అవి తమ వార్తలను తమ చందాదారులకు అధికంగా లభ్యం చేయకల్గుతున్నాయి అంతకు ముందు, అలీనదేశాలలోని చందాదారులు పూర్తిగా అంతర్జాతీయ ఐడా వార్తాసంస్థలు అందించే వార్తలపై ఆధారపడాల్సిన పరిస్థితి వుండేదని ఆ ప్రకటన పేర్కొంది

కమిటీ ఏర్పాటయిన స్వల్పకాలంలోనే ఐక్య వార్తా సంస్థలోని దేశాలమధ్య వార్తల మార్పిడి, విస్తరణ కార్యకలాపాలు ఉన్నతస్థాయికి పెరగడంవల్ల ఆ ప్రకటన ప్రత్యేకించి సంతృప్తిని వ్యక్తంచేసింది ఈ పరిణామం ఐక్య వార్తా సంస్థ నియమావళిలో పేర్కొన్న దాని కనుగుణంగానే వుందని తెలిపింది

ఈ రంగంలో అలీనదేశాలు నిరంతరం కృతనిశ్చయంతో కూడుకున్న సంయుక్త కృషి జరపాల్సిన అవసరత వుందని, ఈ సందర్భంగా, జాతీయ ప్రచార సాధనాల విముక్తి, అభివృద్ధిని, రాజకీయ ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యానికి జరిపే మొత్తం పోరాటంలో అంతర్భాగంగా దృష్టికి తీసుకోవాలని అది తెలిపింది,

ఈ లక్ష్యంలోనే అలీన దేశాల కృషిని సమాదార మార్పిడి, పంపిణీని అభివృద్ధి చేయాలని, అలీన దేశాల వార్తలను, అభిప్రాయాలను ఆటంకం విముక్తి వుద్యమాలను వక్రీకరించే యత్నాలకు వ్యతిరేకంగా పోరాడాలని పేర్కొంది.

16-1-77 సాయంత్రం గం॥ 6 లకు

కుస్తీ పోటీలు

బ్రహ్మానందరెడ్డి స్టేడియం

గుంటూరు

ధారాసింగ్ పై ధాన్-యాన్ చంగ్ గెలిస్తే రు.1,00,000

నగదు బహుమతి

—A I W B

ధారాసింగ్ .... ధాన్ - యాన్ - చంగ్

రణధావ .... రెడ్ డేవిల్ (జూనియర్)

మెహెల్డిన్ ... మెహిన్ దర్

మరియొక ఆశ్చర్యకరమైన కుస్తీ

రేట్లు ; రు. 20/-,10/- (ఛెక్) 5/- (గ్యాలరీ)

లభించుచోటు . గుంటూరు లిబర్టీ థియేటర్, పెన్‌కార్నర్, (సుదర్శన్ హోటల్) శంకర్ విలాస్, సెంట్రల్ కేఫ్ విజయవాడ వెల్‌కంహోటల్, మనోరమహోటల్, పెన్‌కార్నర్ (గవర్నరుపేట)

మార్కెట్ ధరలు

విజయవాడ, జనవరి 15

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 12-1-77 నాటి బోకు ధరలు (క్వింటాల్‌నకు సంచి బర్నులు, వస్త్రులు మినహా)

ధాన్యం

	మసూరి- అక్కుబాలు	
విజయవాడ	పా. 110-00	104-00
	క్రా 92-00	82-00

బియ్యం

విజయవాడ	పా. 210-00	185-00
	క్రా 170 00	—

అపరాలు

	కందులు-	మినుములు
విజయవాడ	185-00	268-00
రాజమండ్రి	175 00	240 00
గుంటూరు	190-00	280-00
	పెసలు	శనగలు
విజయవాడ	170-00	155-00
రాజమండ్రి	185-00	—
గుంటూరు	180 00	140 00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	190-00

బెల్లం

	1వ రకం	2వ రకం
తాడేపల్లిగూడెం	186-00	171-00

ధనియాలు

విజయవాడ	—	850-00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	440 50	360 00
కడప	342 00	330-00

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	పా 600 00	400 00
	క్రా 850 00	650-00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	500-00	425-00

కొబ్బరికాయలు

	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	950-00	1100-00
పాలకొల్లు	850-00	1000 00

బంగారం- వెండి

బంగారం స్టాండర్డు 10 గ్రాములు	578-00
వెండి స్పాట్ (కిలో)	1212-00

రేడియో

సోమవారం - జనవరి 17

శక 1898 ... పుష్య 27

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6-00 వందేమాతరం, 6-10 భక్తిరంజని 6-55 నర్గాండజిల్లా సమాచార లేఖ, 7-15 వైతాళికం 7 30 చిత్రసీమ ఏష్ట ఇద్దరమ్మాయిలు, ప్రేమలు-పెళ్ళిళ్లు, బాలభారతం, గుణవంతుడు, ఇద్దరు ఇద్దరే రామాలయం, శ్రీరామ కథ 9 00 ప్రసార సమాప్తి

ప్రసారము II

11 45 ఉన్నత పాఠశాలలకు, 12 05 ప్రాథమిక పాఠశాలలకు, 12 20 హిందీ పాఠం 1.00 చిత్రసీమ, - మానవుడు - దానవుడు తూర్పు ఎడిమర, నా పేరే భగవాన్, చందన, చదువుకున్న అమ్మాయిలు, తిరపతి, 1 30 పద్మా స్వామినాథన్-గానం 2 10 ఉన్నత పాఠశాలలకు, 2.30 ప్రసార సమాప్తి

ప్రసారము III

5-15 బాలిలా దేశిగన్ - వయొలిన్, 5-30 సంస్కృత పరిచయం, 6-10 పద్య సౌరభం 7 45 ఈనాటి విషయం, 8-00 మళ్ళీ కలుద్దాం 8-45 లయ విన్యాసం, 9 30 నేదునూరి కృష్ణమూర్తి - గానం, 10-30 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5-55 వందేమాతరం, 6-10 భక్తిరంజని, 6-50 జిల్లా సమాచార లేఖ 7-15 వైతాళికం 7.30 సంగీత శిక్షణ (జూనియర్లకు). 7.45 వద్య. వరన 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలకు: 1.00 పొన్నా - పొగిడ, 1 05 చిత్రతరంగిణి, 1.30 మానికొండ కమలాదేవి - గానం, 2.10 ఉన్నత పాఠశాలలకు, 2-30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5-15 యువవాణి - కర్ణాటక సంగీతం 5-30 సంస్కృత పరిచయం, 5-45 అలి అక్బర్ ఖాన్ - సరోద్, 6-30 బుర్రకథ/భజనావళి, 8.00 బాలవిహార్, 8-15 న్యూస్ రీల్ స్పోర్ట్సు, 9 15 మధువన్, 9-30 నేదునూరి కృష్ణమూర్తి - గానం, 10-30 ప్రసార సమాప్తి.

హానీ బీ బ్రాందీ

హానీ బీ బ్రాందిలో మనసూరించే మనోహరమైన ఫ్రెంచ్ రుచి ఉందన్నది ఫ్రెంచ్ వారు కూడా ఒప్పుకుంటారు. ఎన్నిక చేయబడిన ఫ్రెంచ్ మరియు భారతీయ ద్రాక్షలతో తయారైన బ్రాందీల మిశ్రమం ఇది.
దీని ప్రతిగుటకలో ఫ్రాన్స్‌లో ఉన్న అనుభూతి ఉంది!

daCunha/HBB/3 TEL

త్వరలో

వస్తున్నాడు

లక్ష్మీ ఫిలింస్

పల్లవి ఆర్ట్ పిక్చర్స్

చిత్రం చిత్రమే

శ్రీమతి మాదిరెడ్డి సులోచన 'బిష్టర్ సంపత్' నవల ఆధారంగా నిర్మించిన చిత్రం ఈస్ట్‌మన్ కలర్

శ్రీనివాస్ దర్శకత్వం: పి. మధుసూదనరావు నిర్మాతలు: ఎస్. వెంకటరత్నం, కె. రవీంద్రనాథ్

సంభాషణలు: ఆత్రేయ సంగీతం: చక్రవర్తి ఛాయాగ్రహణం: ఎస్. వెంకటరత్నం కళ: ఎస్. కృష్ణారావు కూర్పు: ఎ. సంజీవి

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : పి. రాఘవాచారి, ముద్రణ విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004 R. No. 115057